PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 32, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 23 - మార్చి - 2026 , వెల రూ.5/-

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

- తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు




హైదరాబాద్: తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన

## అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను: సీఎం చంద్రబాబు

- ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమే
- 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ప్రసంగం
- ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోంది
- కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది"




హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్' అనే అంశంపై ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

బంజరు భూమి నుంచి భాగ్యనగరంగా...

1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు. అయితే, వారిని ఒప్పించి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి,

## మరొక యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ




- దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ
- ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు

అమరావతి: యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

సిద్దిపేట జిల్లా, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు.




## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ హైలెవెల్ మీటింగ్




ఢిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన అత్యున్నతస్థాయి సమావేశం జరిగింది. కేంద్ర మంత్రులతో ప్రధాని భేటీ అయ్యారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల లభ్యతపై చర్చ జరిపారు. ఇంధన భద్రతకు ప్రత్యామ్నాయాలపై కేంద్రం దృష్టి సారించింది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మధ్య పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన పరిస్థితులను సమీక్షించారు.

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి




ఢిల్లీ: ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.

## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన




జగిత్యాల, , : తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి తమిళనాడుకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు అక్రమంగా ప్రవేశించి వేట సాగించడంపై ఏపీ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై తమిళనాడు ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపింది. తమిళనాడు బోట్ల చొరబాట్లను నివారించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ కమిషనర్ రామ శంకర్ నాయక్, తమిళనాడు ఫిషరీస్ అండ్ ఫిషర్‌మెన్ వెల్ఫేర్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశం యథేచ్ఛగా కొనసాగుతోందని, దీనివల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ చొరబాట్లు శాంతిభద్రతల సమస్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను



## మరో చరిత్ర లిఖించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు.




## రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

- తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్
- రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు
- ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల
- ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు
- ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
- మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి




సిద్దిపేట,: రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి సోమవారం నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మేట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు.

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి -: జగన్ పై ఎంపీ కలిశెట్టి ఫైర్



అమరావతి: సమాజం పట్ల, కన్నతల్లి, తోబుట్టువు పట్ల కనీస కనికరం, గౌరవం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారని వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటమి తర్వాత కూడా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని, సొంత కుటుంబ సభ్యులపైనే విషప్రచారం చేయిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి వ్యక్తిని రాజకీయంగా ఓడించడం అనేది చిన్న మాట.. ఆయన్ను సమాజం నుంచే బహిష్కరించాలి" అని కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరు రాష్ట్ర పరువును జాతీయ స్థాయిలో మంటగలుపుతోందన్నారు. కన్నతల్లి విజయమ్మను కోర్టుల పాలు చేస్తూ, తన పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా

## విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన




ఢిల్లీ: పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ ఇంధన సరఫరా గొలుసుకు తీవ్ర అంతరాయం కలుగుతున్న తరుణంలో ఈ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది. పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ అన్నారు. "ఈ ప్రాంతంలో కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ఖండిస్తున్నాను. ఇవి ప్రాంతీయ సుస్థిరతకు ముప్పు కలిగించడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయి. నౌకాయాన స్వేచ్ఛను కాపాడటం, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా ఉంచడం చాలా ముఖ్యం" అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇరాన్‌లోని భారత పౌరుల భద్రతకు ఆ దేశం అందిస్తున్న మద్దతును ప్రశంసించారు. గత పది రోజుల్లో మోదీ, పెజెష్కియాన్ మధ్య ఇది రెండో ఫోన్ సంభాషణ కావడం గమనార్హం. ఈ చర్చల సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. విదేశీ జోక్యం లేకుండా పశ్చిమాసియా దేశాలతో కూడిన ఒక ప్రాంతీయ భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా శాంతి, సుస్థిరతలను సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత్, తన "స్వతంత్ర హోదా"ను ఉపయోగించి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులను ఆపాలని కోరారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్యలు తీసుకుంటున్నామన్న అమెరికా వాదనలను ఆయన తోసిపుచ్చారు. దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అణ్వాయుధాలను తీవ్రంగా వ్యతిరేకించారని, వాటి తయారీకి వ్యతిరేకంగా మతపరమైన, పరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. మరోవైపు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో మాట్లాడి పశ్చిమాసియా పరిణామాలపై చర్చించారు. హర్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీలో దాదాపు 20 శాతం రవాణా నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. ఈ సంక్షోభాన్ని చల్లార్చేందుకు ప్రధాని మోదీ ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా అధినేతలతోనూ చర్చలు జరుపుతున్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ హైలెవెల్ మీటింగ్

మొదటి పేజి తరువాయి

పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన పరిస్థితులను సమీక్షించారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నారు. విద్యా సంస్థలు, ఆసుపత్రులు వంటి కీలక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపులను కేంద్రం పెంచింది. గృహ, వాణిజ్య వినియోగదారులకు కొత్త పీఎన్‌జీ (గ్రాచీ+) కనెక్షన్ల మంజూరును వేగవంతం చేయాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే. ఎల్‌పీజీ అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ముమ్మరంగా దాడులు కొనసాగుతున్నాయి. దేశవ్యాప్తంగా పోర్టు కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని.. ఎలాంటి రద్దీ లేదని అధికారులు తెలిపారు. సరఫరాలను మెరుగుపరిచే క్రమంలో, అమెరికాలోని టెక్సాస్ నుంచి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (గ్రా+)తో వస్తున్న ఒక కార్గో నౌక మంగళూరులోని 'న్యూ మంగళూరు పోర్టు'కు చేరుకుంది. మార్చి 14 నుంచి మార్చి 31 వరకు ముడి చమురు, ఎల్‌పీజీపై కార్గో సంబంధిత ఛార్జీలను మాఫీ చేసినట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రకటించింది. కాగా, భారత జెండాతో మరో రెండు ఎల్పీజీ ట్యాంకర్ నౌకలు 'పైన్ గ్యాస్', 'జగ్ వసంత్' త్వరలో ఉద్రిక్తమయ హోర్ముజ్ గుండా పయనించి స్వదేశానికి చేరుకోనున్నాయి. గత 24 గంటలుగా హోర్ముజ్ గుండా ఎలాంటి నౌకల సంచారం లేకపోయినా అదే జలసంధి గుండా ఈ రెండు ఎల్పీజీ నౌకలు సాహసోపేత ప్రయాణం సాగించనున్నాయని రాయిటర్స్ వార్తాసంస్థ తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ప్రయాణాన్ని నిలిపేసి హోర్మూజ్‌కు దూరంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా సమీప నౌకాశ్రయంలో ఈ రెండు నౌకలు లంగరువేశాయని, త్వరలోనే ప్రయాణం ఆరంభిస్తాయని నౌకలను ట్రాక్ చేసే సంస్థ 'మెరైన్‌ట్రాఫిక్' వెల్లడించింది

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

మొదటి పేజి తరువాయి

"ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ రకం, అది కూలిపోయిన కచ్చితమైన ప్రదేశం వంటి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్




మొదటి పేజి తరువాయి

నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్స్‌లర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

## మరో చరిత్ర లిఖించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు.

ఐఎస్బీ, విమానాశ్రయం.. హైదరాబాద్‌కు కొత్త రూపు

హైదరాబాద్‌కు ఐఎస్బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు. మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా "బెస్ట్ ప్లస్ వన్" ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు.

అభివృద్ధి చేసినా.. రాజకీయంగా ఎదురుదెబ్బలు

ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు. "అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను. కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది" అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి వచ్చినా, రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. 2019లో మరోసారి ఓటమి ఎదురైందని, ఈ అనుభవాలు తనను మరింత రాటుదేల్చాయని తెలిపారు.

విభజన తర్వాత.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా

2024లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇప్పుడు తన ముందున్న ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునర్నిర్మించే పనిలో ఉన్నానని చెప్పారు. గత 21 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని వివరించారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో భారీ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని, కడపలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. విజన్ 2047 డ?క్యుమెంట్ సిద్ధం చేశామని, వచ్చే 15 ఏళ్ల పాటు ఏటా 15% వృద్ధి రేటు సాధించి, 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు.

అమరావతి, పోలవరం.. ఏపీకి జీవనాధారాలు

అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని, ఇప్పుడు మళ్లీ పనులు వేగవంతం చేశామని తెలిపారు. "అమరావతిని హైదరాబాద్ ప్లస్ సిటీగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా నిర్మించి తీరుతా" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ మరమ్మతులు పూర్తిచేసి, వచ్చే ఏడాదికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.

సంపద సృష్టితో పాటు.. సమాజ సేవ ముఖ్యం

పారిశ్రామికవేత్తలు సంపద సృష్టితో పాటు సామాజిక బాధ్యతను కూడా విస్మరించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాను గతంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌ను ప్రోత్సహించానని, ఇప్పుడు సమాజంలోని అసమానతలను తగ్గించడానికి పి4 మోడల్‌ను ముందుకు తెస్తున్నానని చెప్పారు. "ఎంబికె 10-20" అనే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నానని, అంటే "మార్గదర్శి-బంగారం" అని అర్థమని వివరించారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10% మంది, అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డబ్బు ఇవ్వడమే కాకుండా, వారికి మార్గనిర్దేశం చేసి చేయూతనివ్వడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి



ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో..

ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు అదానీ, అంబానీ వంటివారు మాత్రమే సౌర విద్యుత్ వ్యాపారం చేసేవారని అన్నారు. తమ ప్రభుత్వం మహిళలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించిందని ప్రస్తావించారు. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. పిల్లలను ప్రైవేట్ బడుల్లో చదివించాలనే ఆలోచన చేయొద్దని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాలు, రాగి, జావ, పౌష్టికాహారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

మొదటి పేజి తరువాయి

జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..' గత ప్రభుత్వ నిర్వాకల వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా రైతులకు భరోసా ఇస్తూ రూ. 2 లక్షల ఏకబిగిన రుణమాఫీ చేశాం. రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది. మొదటి రెండేళ్లలో లక్షా 4 వేల కోట్లు రైతులకు ఇచ్చాం. రైతు కళ్లలో ఆనందం చూసే దాకా ఎవరేమన్నా వెనకడుగు వేయం. రాబోయే రోజుల్లో దిగుమతి చేసుకుంటున్న పంటలకు కూడా బోనస్ ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ రోజు ఆయిల్ పామ్ పంట 30 జిల్లాల్లో వస్తున్నది. అందుకే ఆగమేఘాల మీద ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నాం' అని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఈ రెండేళ్లలో అమలు చేస్తూ వస్తున్నాం. ఎవరెన్ని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి ఒక విజన్, దూరదృష్టి ఉంది. కాంగ్రెస్, సోనియా ఒక మాట ఇస్తే అది నెరవేరుతుంది. కాంగ్రెస్ మైనార్టీల, పేదల, బీసీ, ఎస్సీల పక్షపాత ప్రభుత్వం' అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..' తెలంగాణ వస్తే ప్రజల ఆశలు నెరవేరుతాయన్న ఆశలు ప్రజల్లో ఉన్నట్టుగానే పక్కనే ఉన్న తపసుపల్లి రిజర్వాయర్ నుంచి నీళు అందేలా చూడాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను. మల్లన్నసాగర్ కు భూములిచ్చిన రైతులకు ఇంకా చాలా మందికి పరిహారం అందలేదు. ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన దుబ్బాక కు సాగు నీరు అందించాలని సీఎం కు విజ్ఞప్తి. గతంలో నేను ఎమ్మెల్యేగా పని చేసిన దుబ్బాక అభివృద్ధికి కృషి చేయాలి' అని ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. ' రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర. వ్యవసాయానికి వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఎలాంటి వాతావరణం లో అయినా సాగు చేసే పంట ఆయిల్ పామ్. ఈ చుట్టుపక్కల రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి. ఈ ఫ్యాక్టరీ నీ ఉపయోగించుకోవాలి. మాది రైతు రాజ్యం' అని ఆయన అన్నారు. 'ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. రైతును రాజు చేయడంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నది. కొంతమంది గుంటనక్కలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల పక్షాన పనిచేస్తాం. సాధబైనామ సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.సిద్దిపేటలో పింక్ కలర్ చొక్కాలు వేసుకున్న పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మా టైం లో కట్టిణం అంటున్నారు.. మీరు తెల్ల కాగితాన్ని నల్లకాగితంగా చేస్తే, మా ప్రభుత్వం వచ్చాక నిర్మించాం. ఒంటి నిండా విషం నింపుకున్న వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను ఆయన తమిళనాడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల అదుపులో ఉన్న నాలుగు ఫిషింగ్ బోట్లను పుదుచ్చేరికి చెందిన మత్స్యకారులు బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటన కారణంగా తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని 162 మత్స్యకార గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వివరించారు. ఇదే సమస్యపై 2022, 2023, 2025 సంవత్సరాల్లో కూడా లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తమిళనాడు బోట్లు ఏపీ జలాల్లో ట్రాలింగ్ వంటి విధ్వంసకర పద్ధతుల్లో వేట సాగించడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని రామ శంకర్ నాయక్ తెలిపారు. దీనివల్ల తాబేళ్లు, ఇతర అంతరించిపోతున్న సముద్ర జీవుల మరణాలు పెరిగి, వాటి కళేబరాలు ఏపీ తీరానికి కొట్టుకొస్తున్నాయని లేఖలో వివరించారు.

### ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి

## జగన్ పై ఎంపీ కలిశెట్టి ఫైర్

మొదటి పేజి తరువాయి

సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఇది వారి ఇంటి వ్యవహారం కాదని, రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికి అన్యాయం జరిగినా అండగా నిలవాల్సిన బాధ్యత టీడీపీపై ఉందని, జగన్ కుటుంబ సభ్యులకు కూడా తమ నైతిక మద్దతు ఉంటుందని తెలిపారు.

ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చేశారని అప్పలనాయుడు ఆరోపించారు. అక్కడి వనరులను దోచుకున్నారు తప్ప, యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత లోకేశ్, బీజేపీ నాయకత్వం రాష్ట్రానికి నాలుగు స్తంభాలుగా నిలబడి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఉత్తరాంధ్ర అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే మాటలు కాదని, చేతల్లో చూపిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తుంటే.. జగన్ ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్లు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఉత్తరాంధ్ర దశ మారుతోందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి సోమవారం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. సుమారు రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించనున్న ఈ ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును 2029 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ ఒక్క పరిశ్రమతోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. అలాగే, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్ నాటికి ప్రారంభం కానుందని వెల్లడించారు. ఈ స్టీల్ ప్లాంట్, విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్ల వంటివని, భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వ్యవస్థలను భ్రష్టుపట్టించే సైకో మనస్తత్వం

కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని జగన్ లాంటి సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తులను రాబోయే ఎన్నికల్లో ఓడించడం చిన్న మాటేనని, వారిని సమాజం నుంచి బహిష్కరించాలని అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్యకు గురైతే, మొదట గుండెపోటని నాటకమాడి, ఆ తర్వాత 'నారాసుర రక్త చరిత్ర' అంటూ తప్పుడు రాతలు రాయించారని గుర్తుచేశారు. నిందితులను కాపాడటానికి జగన్ ఎందుకు తాపత్రయ పడుతున్నారని నిలదీశారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై కూడా తన పేటీఎం బ్యాచ్‌తో అబద్ధపు ప్రచారాలు చేయిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడటానికి అసెంబ్లీకి రాకుండా, నాలుగు గోడల మధ్య కూర్చుని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దాల అనుభవం ఉన్న చంద్రబాబును నోటికొచ్చినట్లు దూషించడం, గతంలో 'నడిరోడ్డుపై కాల్చి చంపండి' అని రెచ్చగొట్టడం జగన్ నైజానికి నిదర్శనమన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆయనలో మార్పు రాలేదని, ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.

## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి

ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..

ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా..? అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా..? అని నిలదీశారు. రైతాంగం సాగునీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

జీవన్ రెడ్డి అసంతృప్తికి కారణాలివే..

నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడినా, ప్రస్తుతం పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి (ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి) ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతల చేరికలు, వారికి పార్టీలో ప్రాధాన్యం పెరగడం జీవన్ రెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.



ముఖ్య నేతల సమావేశం..

తన రాజకీయ భవిష్యత్తును తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు కార్యకర్తల సూచనల మేరకు తన తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.'నాలుగు దశాబ్దాలుగా నాతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వండి. మీ అభిప్రాయం మేరకే నా భవిష్యత్ నిర్ణయం ఉంటుంది' అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పై ప్రభావం..?

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత పార్టీని వీడితే, అది కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బనేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్లను కాపాడుకోలేకపోతున్నారనే విమర్శలు కాంగ్రెస్ హైకమాండ్‌పై వచ్చే అవకాశం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

ప్రత్యామ్నాయ దారి..

ఆయన స్వతంత్రంగా ఉంటారా లేక మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన పార్టీ మారితే జగిత్యాల సమీకరణలు పూర్తిగా మారిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అలిగితే పార్టీ అధిష్ఠానం (ముఖ్యమంత్రి లేదా టీపీసీసీ అధ్యక్షుడు) వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 25వ తేదీ లోపు ఆయనను శాంతింపజేస్తారా లేక ఆయన తన దారి తాను చూసుకుంటారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ 23వ తేదీన శంకుస్థాపన



అనకాపల్లి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో 'ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్' ఉక్కు కర్మాగారానికి మార్చి 23న భూమిపూజ జరగనుంది. సీఎం నారా చంద్రబాబు, కేంద్ర మంత్రులు కుమారస్వామి, రామ్మోహన్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి ఉపాధి లభించనుంది. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా ఉత్తరాంధ్ర పారిశ్రామిక రూపురేఖలు మారనున్నాయి.

## సిఆర్డిఏ అధికారుల బదిలీలతో

**- అమరావతి పనులపై ప్రభావం - 20 నెలల కాలంలో ముగ్గురు మార్పు**

**- నాలుగో కమిషనర్ విజయరామరాజు**

అమరావతి, నేటి శుభోదయ ::: అమరావతి రాజధాని నిర్మాణం కీలకదశలో ఉన్న సమయంలో సిఆర్డిఏ కమిషనర్ల మార్పు చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విభాగంలోనూ జరగనన్ని మార్పులు సీఆర్డీఏలో చేశారు. అత్యంత కీలకమైన రాజధాని విషయంలో ఇలా వరుసగా మార్చుకుంటూపోతే అభివృద్ధిపై ప్రభావం పడుతుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చే అధికారి అర్ధం చేసుకొని పూర్తిస్థాయిలో పనిలో దిగేందుకు కనీసం ఆరునెలలు పడుతుంది. ఈ వేసవిలో పనులు మరింత వేగంగా జరగాల్సి ఉంది. సీఆర్డీఏకు కొత్తగా వచ్చిన విజయరామరాజు నాలుగో కమిషనర్ కావడం విశేషం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి వివేక్ యాదవ్ కమిషనర్గా ఉన్నారు. ఆయనస్థానంలో కాటంనేని భాస్కర్ న్ను నియమించారు. నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసే అధికారిగా ఆయనకు పేరుంది. అయితే అతి తక్కువ సమయంలోనే అతన్ని బదిలీచేసి కన్నబాబును నియమించారు. ఈయన కూడా అంతోఇంతో రైతులను కలుపుకుపోతూ చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకుంటూ వెళుతున్నారు. గ్రామాల వారీగా సభలు ఏర్పాటుచేసి ప్రజలు వ్యక్తంచేసే అభిప్రాయాలు తెలుసుకోవడంతోపాటు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. మరోవైపు రైతులు వ్యక్తం చేసే సమస్యలపై ప్రభుత్వం త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసింది. అమరావతిలో జరిగే పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు నిధులు జమచేసేందుకు వీలుగా ప్రత్యేక సాఫ్ట్వేర్ ఏర్పాటుచేసి వర్కు రియాలిటీ ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నారు. పనులపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. రైతు జెఏసితో చర్చలు జరుపుతున్నారు. ప్రతివారం సమావేశాలు ఏర్పాటుచేసి వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఎకనామిక్ ప్రాజెక్టులనూ వేగవంతం చేశారు. త్రీమెన్ కమిటీ ఇచ్చే సూచనలను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నపళంగా కన్నబాబును మార్చి స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్గా ఉన్న విజయరామరాజును తీసుకువచ్చారు. రైతు జెఎసి నాయకులు కూడా త్రీమెన్ కమిటీలో సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఉద్దేశంతోనే వున్నారు. కొత్త కమిషనర్ ఈ పనులను అర్ధం చేసుకుని, కార్యాచరణ ఎప్పుడు ప్రారంభిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. ఇటీవల పెద్ద ప్లాట్లను విభజించాలనే అంశం ముందుకు వచ్చింది. ఇలా విభజిస్తే అమరావతి రాజధాని మాస్టర్ ప్లాను అమలు కష్టమవుతుందని అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిషనర్ మార్పునకు ఇది కూడా ఒక కారణమని తెలిసింది. ఇటీవల మంత్రి నారాయణ కూడా ఓ సమావేశంలో కన్నబాబుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీటితో పాటు కాంట్రాక్టర్లు కూడా కమిషనర్ను మార్చాలని పై స్థాయిలో పట్టుబట్టినట్లు తెలిసింది. అలాగే ప్రస్తుతం సి ఆర్ డి ఏ పరిధిని తగ్గించేశారు. పనులన్నీ ఏజిఐసిఎల్ కు బదలాయించారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులన్ని అదే చేపడుతుంది. సి ఆర్ డి ఏ బిల్లులు చెల్లింపులకే పరిమితం అవుతుంది.

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు స్కూల్ స్లిప్పర్స్ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ఏఐటియుసి డిమాండ్



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి: ఏఐటీయూసీ పుత్తూరు డివిజన్ సమితి ఏఐటీయూసీ పుత్తూరు డివిజన్ అధ్యక్షులు కే గోపి అధ్యక్షతన డివిజన్ పరిధిలో ఉన్న మధ్యాహ్నం భోజనం కార్మికులు స్కూలు పనిచేస్తున్న స్లీపర్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎస్ చంద్రబాబు ,సిపిఐ పార్టీ పుత్తూరుమండల కార్యదర్శి డి మహేష్ మాట్లాడుతూ స్కూల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు స్లీపర్శకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు మానుకోవాలని తెలిపారు వంటగ్యాసులు ఉచితంగా ఇవ్వాలని విద్యార్థులకు మేనేజ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులకు 3000 రూపాయల మాత్రమే ఇస్తున్నారని అది చాలడం లేదని కార్మికుల దగ్గర వ్యక్తి చాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులకు యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు స్కూల్ స్లీపర్స్ లకు గుర్తింపు కార్డులు ,యూనిఫాంలో ఇవ్వాలని



తెలిపారు డివిజన్ పరిధిలో కొన్ని పాఠశాలలో ఇప్పటికే గ్యాస్ సర్ఫర్ లేకపోవడం కట్టెల పొయ్యిలతో వంట చేపడుతున్నారని ఆయన చెందారు ఉన్నత అధికారులు స్పందించి మధ్యాహ్నం భోజనం కార్మికులు స్కూల్ స్లిప్పర్స్ పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రమణ కృష్ణారెడ్డి కైలాసం మధ్యాహ్న భోజనం నాయకులు పద్మ ,కస్తూరి, సుశీల, లతా ,స్కూల్ స్లిప్పర్స్ గీత ,వాణి ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## పశువుల ఆరోగ్యమే రైతుకు శ్రీరామ రక్ష..!

**పశువైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి..!**



రెంటచింతల: ఆర్.సి ఇన్చార్జి మార్చి 22;నేటి శుభోదయ :పశువుల ఆరోగ్యమే రైతుకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఆదివారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో దుర్గి వ్యవసాయ మార్కెట్ సౌజన్యంతో పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాడి పంటలు సుభిరక్షంగా ఉన్నప్పుడే రైతు జీవితం ఆనందమయంగా ఉంటుందన్నారు. పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధులు, జీవాలకు సోకే నట్టలు వ్యాధులను ముందుగానే గుర్తించి, వైద్య చికిత్సలు చేయిస్తే, నష్టం చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. వైద్యుల సూచనలు మేరకు పశువుల




పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో రూ. 60 వేల కోట్లు కేటాయించారని, పథకాలను అందిపుచ్చుకోవాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ. 1700 కోట్ల ధాన్యం కొనుగోలు చేసి, బిల్లులు ఇవ్వకుండా రైతులను దగా చేస్తే, కూటమి అధికారంలోకి వచ్చిన వెంటేనే పాత బకాయిలను చెల్లించి మరి ధాన్యం కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఆనాడు పెట్టుబడులు పెట్టి స్థాపించిన పరిశ్రమలు సైకో పాలనా విధానాలు వలన రాష్ట్రం వదిలి పారిపోతే కూటమి అధికారంలోకి రాగానే, పోయిన పరిశ్రమలు తిరిగి వచ్చాయన్నారు. అంతేకాక, మరో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని హర్షం చేశారు. అలానే యువతకు ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వాలేకే వైసీపీ మూకలు విష ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాస మూర్తి, అసిస్టెంట్ సర్జన్ మల్లారెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా

**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**



నంద్యాల, నేటి శుభోదయ ::: పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు కు చెందిన కాసుల రష్మికి రూ. 355996 లు, నందికొట్కూరు నియోజకవర్గం పగిద్యాల మండలం పాత ముచ్చుమర్రి కి చెందిన కర్నె. పార్వతికి రూ. 224656లు. నంద్యాల నియోజకవర్గం రైతు నగరం కు చెందిన మువ్వా అమర సింహారెడ్డికి రూ.237212లు, గోస్పాడు మండలం కానాలపల్లెకు చెందిన వై రామిరెడ్డికి రూ. 125000లు, పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కోరటమద్దికి చెందిన డి నాగప్రతాప్ రెడ్డికి రూ. 187723 లు. నందికొట్కూరు నియోజకవర్గం, మిద్తూరు మండలం చింతలపల్లె కు చెందిన కె ఎస్ ఉషారాణికి రూ. 176291లు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల మండలం కోటపాడుకు చెందిన జి లీలావతికి రూ. 162000లు. పగిద్యాల మండలం లక్ష్మా పురం కు చెందిన పి నాగమ్మ కు రూ. 132250లు, గడివేముల మండలం పెసరవాయి కి చెందినకె తులసి రామిరెడ్డికి రూ. 111000 లు, నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ కు చెందిన కె రక్షిత(మరణం) విజయ్ కుమార్ కు రూ. 86773లు, గడివేముల మండలం బిలకలగూడూరుకు చెందిన బి పెద్ద సంజీవ రెడ్డి కి రూ. 73814 లు. ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం, గుండంపాడు కు చెందిన వంకాయల లక్ష్మీదేవి కి రూ. 56000 లు, బనగానపల్లె నియోజకవర్గం, కోవెలకుంట్ల మండలం, బీమునిపాడుకు చెందిన గంగాల పద్మావతమ్మకు రూ. 44836 లు, పాణ్యం మండలం ఎస్. కొత్తురు కు చెందిన బుద్ధగల్ల కార్తిక్ కు రూ. 37114 లు, శ్రీశైలం నియోజకవర్గం, వెలుగోడు మండలం, రేగడగూడూరుకు చెందిన పెరెడ్డి వెంకటేశ్వరమ్మకు రూ. 35000లు, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముష్టపల్లి కు చెందిన ఎం ప్రవీణ్ కుమార్ కు రూ.53734 లు, ఆళ్లగడ్డ మండలం సింగం దిన్నే కు చెందిన సుభాన్ (బాలిక)/దూదేకుల అయేషాకురూ. 37793 లు, డోన్ నియోజకవర్గం బేతంచెర్ల కు చెందిన ఎన్ సరస్వతికి రూ. 45270 లు, గోస్పాడు మండలం యాల్లూరు కు చెందిన జి. ఎర్రమళమ్మకు రూ 26084లు పాములపాడు మండలం వాణాలకు చెందిన సందేపోగు జోష్ణ కు రూ. 75300లు, పాములపాడు మండలం ఎర్రగూడూరు కు చెందిన చెల్లె లక్ష్మీదేవి కి రూ. 37551లు, నంద్యాలకు చెందిన బచ్చు రామ రత్నమ్మ కు రూ. 105618 లు, ఇలా మొత్తం22 మంది బాధితులకు రూ. మొత్తం - 24,27,015 లక్షల చెక్కులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం రైతు సంఘం కృషి

**రైతుల అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి**

**స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశంలో వక్తలు**




ఏలూరు, నేటి శుభోదయ ::: రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశంలో వక్తలు చెప్పారు. రైతు మనుగడ కోసం ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరు యుటిఎఫ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పంటల రైతులు కనీస మద్దతు ధరలు రాక, పంటలు కొనే నాథుడు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం నేపథ్యంలో ఆక్వా, మొక్కజొన్న, మిర్చి, మామిడి, అరటి, కోకో,కొబ్బరి, వర్జీనియా పొగాకు తదితర పంటలు కొనుగోలు సక్రమంగా జరగడం లేదన్నారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వాలు మాటలు చెబుతున్నాయి తప్ప ఆచరణలో రైతులను ఆదుకునే చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ నష్టాలతో అన్నదాతల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతులకు ఉపయోగకరమైన చట్టాలు కాకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టే చట్టాలను తీసుకు వస్తున్నారని చెప్పారు. దీనివలన రైతుల వ్యవసాయం నాశనం అవుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కార వేదికగా కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు అన్ని విధాల జయప్రదం అయ్యేందుకు రైతాంగంతోపాటు వివిధ వర్గాల, తరగతుల ప్రజలు, ఉద్యోగ,కార్మిక, వర్తక -వాణిజ్య సంస్థలు అందరూ సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పూర్వ అధ్యక్షులు బి.బలరాం, ప్రముఖులు రావి.గోపాలకృష్ణయ్య, వ్యవసాయ శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ జి. ప్రసాదరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కారణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డి.ఎన్. వి.డి ప్రసాద్, కోకో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య, పర్వతనేని సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రామిక మహిళా నాయకురాలు ఎం.నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. శ్యామల రాణి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, ఏవిఆర్ విజ్ఞాన్ కేంద్రం కార్యదర్శి జి. నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు తదితరులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23 మహాసభలు తొలిసారిగా రైతు ఉద్యమాల కేంద్రం ఏలూరులో నిర్వహించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మహాసభల అన్ని విధాలా తోడ్పడతామని చెప్పారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు

## ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

**వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు..!**

**నా జీవితంలో 'జే' టాక్స్ వసూళ్లు ఉండవు..!**

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 22; నేటిశుభోదయ:ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆర్యవైశ్యుల పట్టణ, యువజన, మహిళా సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జూలకంటిని వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో జాతిపిత గాంధీజీ, అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనతరం ఆర్యవైశ్య పట్టణాధ్యక్షులుగా గరిణే శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులుగా కొత్తూరి చందు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా సొలస కళ్యాణి లతో పాటు కార్యవర్గ సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తు పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి, ప్రారంభించే సమయంలో ఆత్మ బలిదానానికి గుర్తు విగ్రహాన్ని నిర్మించామని మంత్రి లోకేష్ ప్రసంగించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వ అధికార దినోత్సవంగా ప్రకటించి, వైశ్యుల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించారని వివరించారు.

**వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు..!**

రియల్ ఎస్టేట్ వెంచర్లు, నూతన అపార్ట్మెంట్ ప్రారంభోత్సవాలు, షాపింగ్ కాంపెక్స్ లు, నూతన వ్యాపారాల ప్రారంభోత్సవాల సమయంలో యాజమాన్యం అందించే వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు తనకొద్దు అని, అటువంటి వాటికి నేను వ్యతిరేకమని ఎమ్మెల్యే జూలకంటి తేల్చి చెప్పారు. పిన్నెల్లి సోదర్లు వలె టాక్స్ లు, పీడించి మరి బహుమతులను తాను డిమాండ్ చేయనని, అటువంటి సాంప్రదాయానికి తాను విరుద్ధమన్నారు. బానిస సంకెళ్లు తెంపి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాజీవనం, వ్యాపారాలు సాగేలా పాలన సాగిస్తానని ఆనాడు ఇచ్చిన హామీకి ఎప్పుడూ కట్టుబడే ఉన్నానని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం జే టాక్స్ వంటి వసూళ్లు ఉండబోవని, అటువంటి ఎట్టిపరిస్థితిలో ఒప్పుకొనని కుండబద్దలు కొట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 130 కోట్లతో అమృత్ స్కీం, రూ. 3 వేల 240 కోట్లతో వరికపూడిశెల నిర్మాణాలు జరుగుతాయని, అవి పూర్తి అయిన నాడు నియోజకవర్గ రూపురేఖల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు

**ప్రయివేటు వ్యక్తుల భాగస్వామ్యం కావడం హర్షనీయం**

**-మచిలీపట్నం ఎం. పి. వల్లభనేని బాలసౌరి**



పెనమలూరు, మార్చి 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు, ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యం కావటం హర్షణీయమని ఎంపీ బాలసౌరి అన్నారు.పెనమలూరు నియోజకవర్గం,పెనమలూరు మండలం పెనమలూరు నుంచి వణుకూరు వరకు సుమారు 5 మీటర్ల వెడల్పుతో నాబార్డ్ మరియు ప్రైవేటు వ్యక్తుల సహకారంతో 2 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన తారు రోడ్డుని. మరియు మద్దూరు నుంచి కాసరనేని వారిపాలెం వరకు నాబార్డ్ నిధులు కోటి 40 లక్షలతో నిర్మించిన తారు రోడ్డుని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ లు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ పెనమలూరు నుంచి వణుకూరు వరకు నాబార్డ్ నిధులు కోటి 80 లక్షల కి, ప్రైవేటు వ్యక్తుల సహకారంతో రెండు కోట్ల 50 లక్షల లక్షల నిధులతో రోడ్డుని అభివృద్ధి చేయటంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు.అభివృద్ధి జరగాల్సిన చోట నిధులు కొరత ఏర్పడినప్పుడు ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థ హరివిల్లు చౌదరి చతుర్భుజ దుర్గాప్రసాద్ ల భాగస్వామ్యతో అభివృద్ధి చేయటం హర్షణీయమన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా అభివృద్ధిలో ప్రవేటు వ్యక్తుల భాగస్వామి చేయడం వల్ల బాధ్యతాయుతంగా ఉంటుందన్నారు. నియోజకవర్గాన్ని, ప్రభుత్వం నిధులు ప్రైవేటు వ్యక్తుల రియల్ ఎస్టేట్ హరివ చతుర్భుజా దుర్గాప్రసాద్ సహకారంతో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అభివృద్ధి చేయటం శుభపరిణామం అన్నారు. వారికి సన్మానం చేశారు పెనమలూరు నియోజకవర్గం అమరావతి రాజధాని దగ్గరగా, సిఆర్డిఏ పరిధిలో ఉండటం వలన రోజురోజుకీ జనాభా, సిటీ విస్తరణ పెరుగుతుంది దీనికి తగినట్టుగా మౌలిక వసతులు కల్పనకు అనేక రకాలుగా నిధులు తెచ్చుకోవడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం న్యాయాఫీడ్ అనే బ్యాంకు వారు 20 సంవత్సరాల వరకు లోన్ ఇస్తున్నారు మన మున్సిపాలిటీ టాక్స్ కట్టడంలో ముందు ఉండటంవల్ల రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి అభివృద్ధికి నిధులుని సద్వినియోగపరుచుకోవచ్చు అన్నారు.మంత్రి నారాయణ తో కలిసి నియోజవర్గ అభివృద్ధిపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామన్నారు. త్వరలో చోడవరం వద్ద బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధిలో ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేటు వ్యక్తులను భాగస్వామ్యం చేస్తూ కొత్త వరవడికి శ్రీకారం చుట్టామన్నారు. మొట్టమొదటిసారిగా నియోజకవర్గంలో ఈడుపుగల్లు నుంచి ఉప్పులూరు వరకు ఏడు మీటర్ల రోడ్డు, పెనమలూరు నుంచి వణుకూరు వరకు రోడ్డు విస్తరణలో ప్రైవేటు వ్యక్తులను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి చేశామన్నారు. ప్రాధాన్యత క్రమంలో వణుకురులో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల కాలనీలోని రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేస్తామన్నారు. పెద్దపులి పాక, తాడిగడప. చోడవరం, పెనమలూరు ఈ రెండు రోడ్లుని పెద్ద రోడ్లుగా అభివృద్ధి చేయడమే నా సంకల్పం అన్నారు. అర్బన్ ప్రాంతానికి అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కంకిపాడు ఎంపీపీ రాజ్యలక్ష్మి,సర్పంచ్ లింగాల భాస్కర్, సర్పంచ్ చెక్క జ్ఞాన విజయ రామలక్ష్మి, కూటమి ప్రతినిధులు, వెలగపూడి శంకర్ బాబు,మారుపూడి ధన కోటేశ్వరరావు, కోయ ఆనంద ప్రసాద్, తోటకూర ఉదయ భాస్కర్, సంగేపు రంగారావు,సొంటి శివరాం ప్రసాద్ , తాతపూడి గణేష్, పితా గోపీచంద్, కొమ్మినేని శ్రీనివాసరావు, ఎలుకల విజయేంద్ర, కరిమికొండ సురేష్, మేక స్వాతి , పందుల రజిని, అరవపల్లి శివప్రసాద్, మటపర్తి బుజ్జి, చిగురుపాటి శ్రీనివాసరావు, అబ్దుల్ సలాం, మోర్ల నరేంద్ర, కిలారి శ్రీనివాసరావు, కిలారి వెంకటసుబ్బారావు, సుంకర రమేష్, పిడికెడు శ్రీనివాసరావు, కొల్లి కృష్ణారావు బి రాజశేఖర్ రెడ్డి, జై చంద్రశేఖర్, పులి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం ఎమ్మెల్యేను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు



పోలవరం, మార్చి 22 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ఏపీలోని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు.ఆయన బ్యాంకు అకౌంట్ నుంచి రూ.12 లక్షలు కాజేశారు. ఆర్టీఏ చలానా పేరుతో వచ్చిన లింక్‌ను ఎమ్మెల్యే క్లిక్ చేశారు. దీంతో బ్యాంకు ఖాతాలోని నగదు మాయమైంది. మోసపోయినట్లు గ్రహించిన ఎమ్మెల్యే బాలరాజు జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## పార్టీ ల కతీతంగా పేదలకు సహాయం



నేటి శుభోదయ – వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి :కూటమి ప్రభుత్వం నిరుపేదలకు పార్టీ లకు అతీతంగా సహాయం అందిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం లోని వేల్పనూరు గ్రామం లోని ఎమ్మెల్యే స్వగ్రహం నందు ఆదివారం సి. ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 48 లక్షల విలువగల చెక్కులను ఆయన ఇచ్చారు. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. గతంలోనూ రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రజలకు అందించామని , ఇప్పుడు కూడా నెలలో రెండు పర్యాయాలు పేద ప్రజల వైద్య చికిత్సలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంలో లక్షలలో సహాయం అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఆయా మండలాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.టి.యు.వనితా వికాసం 2026 వేడుకలు



గోకవరం–నేటిసుబోదయ . :రాజమహేంద్రవరం వేదిక గా తూర్పుగోదావరి జిల్లా,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన మహిళా కార్యక్రమం వనితా వికాసం 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లానలుమూల నుండి అధిక సంఖ్య లో మహిళ లు హాజరయ్యారు. ఆట పాటలతో ఆహ్లాదం గా గడపడమే కాక విద్యారంగం లో ప్రస్తుతంఎదురవుతున్న సవాళ్లు ఎస్.టి.యు మహిళా కార్యకర్తలు గా ఎదుర్కోవలసిన విధానాలు గురించి చర్చించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోకవరం మండలం నుండి ఆర్. కృష్ణ వేణి, ఎం. వెంకటలక్ష్మి లతో పాటు మండల నాయకులు కె. రామచంద్రుడు, సాపే శ్రీనివాస్ హజరయ్యారు . ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ రావు, ప్రధాన కార్యదర్శి జె. డేనియల్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వి.సి జాకబ్ జె.డి. సునీత, సుజాత, శాంతి, శైలజ, జ్యోతి, పద్మ, మణి దీపిక, కల్పన పాల్గొన్నారు.

## శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల ఆలయంలో వసంతోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు విశేష పూజలు



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):– శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయంలో వసంతోత్సవాల 4వ రోజు అయిన ఆదివారం అమ్మవారిని మందార పుష్పాలు , ఎర్ర కలువలు, చామంతి పూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (జు.సా) వి. కె. శీనానాయక్ అమ్మవారికి పుష్పాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):– ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయం ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా మధ్యాహ్నం 12:00 గంటల నుండి 2:00 గంటల వరకు 500 అంతరాలయ దర్శనాలను నిలిపివేయడంతో పాటు విఐపి, ప్రోటోకాల్ దర్శనాలకు కూడా అనుమతించలేదు. క్యూ లైన్లలో వేచి ఉన్న సామాన్య భక్తులు త్వరగా అమ్మవారిని దర్శించుకునేలా అధికారులు ఈ చర్యలు చేపట్టారు.

## హ్యాపీ సండే తో ఆరోగ్యం: విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):– హ్యాపీ సండే తో ప్రజలకు ఆరోగ్యం మెరుగుపరిచేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మొగల్రాజపురం, లబ్బీపేట ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించామని కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హ్యాపీ సండే లో భాగంగా ప్రజలకు యోగాసనాలు నేర్పించి వారు ఆరోగ్యంగా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని, కేవలం ఆదివారాలు మాత్రమే కాకుండా ఆ ఆసనాలు ప్రతిరోజు వేయడం వల్ల వారికి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. అంతేకాకుండా హ్యాపీ సండే లో భాగంగా రాజీవ్ గాంధీ పార్క్, వన్ టౌన్ లో సాయంత్రం ఫ్లాష్ మాబ్ నిర్వహించమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**జగ్గంపేట ఎస్ ఐ టి.రఘునాథరావు**



కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 22 నేటి శుభోదయ :కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద నివారణకు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తెలిపారు.ఈ తనిఖీలలో భాగంగా జగ్గంపేట– గోకవరం రోడ్డులో ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..పోలీసులకు పట్టుబడితే కోర్టు జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరుగుతుందన్నారు...ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్క వాహనదారుడు పాటించాలన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ప్రవేట్ దుకాణదారుల తీరు పై అధికారుల ఆగ్రహం

**భక్తుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే లీజు రద్దు:**
**ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ హెచ్చరిక**



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):– ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రైవేట్ దుకాణాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉండటం పై ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసారు. మహా మండపం 5వ అంతస్తులోని ప్రైవేట్ పూజా సామాగ్రి దుకాణాలపై పెద్ద స్థాయిలో వరుసగా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. మహా మండపం 5వ అంతస్తులో పూజా సామాగ్రి విక్రయించే దుకాణదారులు తమకు కేటాయించిన నిర్ణీత స్థలాన్ని దాటి, భక్తులు నడిచే దారిని ఆక్రమిస్తున్నారని ఈవో గుర్తించారు. దుకాణం వెలుపల సామాగ్రిని ప్రదర్శించడం వల్ల రద్దీ సమయంలో భక్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఈవో గ్రహించటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫ్లోర్ లో ఏదైనా చిన్న ప్రమాదం జరిగినా బయట పడటానికి కూడా అవకాశం లేకుండా అడ్డంగా దురాక్రమణ చేస్తున్నారని ఈవో ఆగ్రహించారు. పూజా సామాగ్రి, కొబ్బరికాయలను నిర్ణీత ధరల కంటే అధిక మొత్తానికి విక్రయిస్తున్నట్లు భక్తులు ఇ+ఇూ ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో ఈవో స్వయంగా ధరల పట్టికలను పరిశీలించారు. భక్తుల భక్తిని ఆసరాగా చేసుకుని అధిక ధరలు వసూల్ చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. “దుకాణదారునికి కేటాయించిన ప్రదేశం కంటే ఒక్క అడుగు ముందుకు వచ్చినా, వస్తువులను బయట ఉంచినా అది ఆక్రమణ కిందకే వస్తుంది. అటువంటి వారిపై భారీ జరిమానా విధించడమే కాకుండా, తక్షణమే లీజు రద్దు చేసి దుకాణాన్ని సీజ్ చేస్తాం“ అని ఈవో హెచ్చరించారు. నిరంతరం దుకాణాల కదలికలను గమనించాలని, ఆక్రమణలు చేసే వారిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని లీజెస్ సెక్షన్ అధికారులను ఆదేశించారు. ప్రతీ షాప్ దగ్గర మార్కింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి దుకాణం వెలుపల వస్తువుల ధరల పట్టిక భక్తులకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని, ఆ ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తే లైసెన్సు రద్దు చేస్తామని పేర్కొన్నారు. వ్యాపారపరంగా దుకాణదారులు గొడవలు పడుతూ ఒకరి మీద ఒకరు పై స్థాయిలో పిర్యాదులు చేయిస్తున్నారని, ఇవి ఆలయం ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయని ఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదన్నదే మా ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. వ్యాపారాల పేరుతో భక్తులను ఇబ్బంది పెట్టే ఏ చర్యను దేవస్థానం ఉపేక్షించదని, అవసరమైతే నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన వారి లైసెన్స్ రద్దు చేసి, భవిష్యత్ లో ఇంద్రకీలాద్రి పై ఏ వ్యాపారంలో పాల్గొనకుండా నిషేధంకు దేవాదాయ కమిషనర్ వారికి నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమాదేవి, లీజెస్ సెక్షన్ ఏఈవో రమేష్ బాబు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి....ఆరుగురు అరెస్ట్



కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 22 నేటి శుభోదయ :జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట సీఐ బి. తిరుపతిరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై రఘునాథరావు సిబ్బందితో దాడులు నిర్వహించారు..ఈ దాడుల్లో ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 10వేల 450 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు..వీరిపై కేసు నమోదు చేసి,రేపు ఉదయం కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు..

## టి.డి.పి. జిల్లా అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లాలో సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ కార్యక్రమం బూరుగుపూడి గేట్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రాజమహేంద్రవరం రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు.కోరుకొండ మండలం కనుపూరు గ్రామానికి చెందిన మట్టా వెంకటలక్ష్మకి రూ.2,50,000లు, దొరపూడి సుబ్బలక్ష్మికి రూ.1,01,374లు మంజూరయ్యాయి. దోసకాయలపల్లి గ్రామానికి చెందిన సుధిన రాధకుమారికి రూ.1,19,048లు, బొల్లెద్దు పాలెం గ్రామానికి చెందిన దొరా రత్నంకి రూ.12,000లు అందజేయబడ్డాయి. నిడిగట్ల గ్రామానికి చెందిన కొయ్య ప్రవీణ్కి రూ.44,127లు, గుదరపు బురయ్యకి రూ.20,000లు మంజూరయ్యాయి. అదేవిధంగా కోరుకొండ గ్రామానికి చెందిన కొనాల లావణ్యకి రూ.37,712లు, బుచ్చింపేట గ్రామానికి చెందిన బత్తుల మంగతాయారుకి రూ.37,712లు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు న్యాయంచేయండి



నేటి శుభోదయ – వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి :నంద్యాల జిల్లా వెలుగోడు మండలం వెలుగోడు గ్రామం నకు చెందిన లాయర్ గొడుగు రవి కుమారు పరీక్ష రాసి ఆళ్లగడ్డ స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్గా సెలెక్ట్ అయిన సందర్భంగా పలువురు ఆదివారం సన్మానం చేయడం జరిగినది.వారు మాట్లాడుతూ రవికుమార్ న్యాయం వైపు ఉండి , బడుగు బలహీన వర్గాల వారికీ తగిన సేవలు చేయాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో బోయరేవుల మాజీ సర్పంచ్, నంద్యాల జిల్లా గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఖాజన్న గౌడ్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గుంతకందాల మాజీ ఎంపీటీసీ చిమ్మి శ్రీనివాసులు , వేల్పుల రవికుమార్ , కరివేన రాజు , జంబులయ్య వెంకటేశ్వర్లు, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## బత్తిన రామస్వామిని పరామర్శించిన జ్యోతుల రామస్వామి



గోకవరం–నేటిసుబోదయ.:రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కీర్తిశేషులు బత్తిన వీరాస్వామి కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిన రామస్వామి ఇటీవల అనారోగ్యానికి గురవడంతో జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు తండ్రి జ్యోతుల రామస్వామి రంపఎర్రంపాలెం లోని బత్తిన రామస్వామి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. ఈయన వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ, ఉపసర్పంచ్ దాకారపు ధర్మ రాజు, కుంచె వీరబాబు, కసిరెడ్డి సతీష్, పాటి సత్తిబాబు, బత్తిన ప్రశాంత్ కుమార్, అల్లాడి ఇమ్మానుయేల్, ఈతకొట్టు సురేష్, నరుకుల వెంకటేశ్వరరావు, ముత్త రాజబాబు, డాక్టర్ సత్యనారాయణ, చిట్టిబాబు, దంగేటి కుమార్, బొదురెడ్డి రాంబాబు, చిక్కిరెడ్డి వీరబాబు, కుంచే సుబ్బారావు ఉన్నారు.



## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ



అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో సినిమా నిర్మాణానికి అనువైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయని, వాటిని ప్రోత్సహించి నిర్మాణ సంస్థలను ఇక్కడికి ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ వివరించారు. కూటమి ప్రభుత్వం కళాకారుల అభివృద్ధికి, సినిమా రంగం బలోపేతానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంది అవార్డుల ప్రదానోత్సవానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడంలో పొరుగు రాష్ట్రమైన ఏపీ కొంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా మంత్రి కందుల దుర్గేశ్ నంది అవార్డులపై ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. నంది నాటకోత్సవాలను కూడా తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా ప్రకటనతో తెలుగు సినీ, నాటక రంగాల్లోని కళాకారుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అవార్డుల ఎంపిక ప్రక్రియ, జ్యూరీ కూర్పు, దరఖాస్తుల ఆహ్వానం వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడతాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

## నేడే కోరుకొండ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ కార్యక్రమం

**– ఎమ్మెల్యే ‘బత్తుల‘ చేతుల మీద లబ్ధిదారులకు చెక్కులు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం వద్ద 23 తేదీ (నేడే) సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయక నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది. రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేయనున్నారు.అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ వైద్యం కోసం ఖర్చు పెట్టుకున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక భరోసానే ముఖ్యమంత్రి సహాయక నిధి. అవసరమైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని ఎమ్మెల్యే ‘బత్తుల‘ కార్యాలయం వర్గాలు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు..

## రెండో ఎస్‌టీపీ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**వీఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు**



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):– ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి. లక్ష్మీశ ఆదివారం విజయవాడ రామలింగేశ్వర నగర్‌లోని 20 ఎంఎల్‌డీ సామర్థ్యమున్న సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు (ఎస్‌టీపీ)ని సందర్శించారు. మురుగునీటి శుద్ధి ప్రక్రియ, వినియోగంలో ఉన్న సాంకేతిక విధానాలు, నిర్వహణ తీరు వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ సామర్థ్యానికి అనుగుణంగా శుద్ధి జరుగుతోందా లేదా అన్న దానిపై సమగ్రంగా సమీక్షించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటుచేస్తున్న మరో 20 ఎంఎల్‌డీ సామర్థ్యమున్న ప్లాంటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పెరుగుతున్న నగర విస్తీర్ణం, జనాభాను దృష్టిలో ఉంచుకుని మురుగునీటి శుద్ధి అత్యంత కీలకమని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎస్‌టీపీ సామర్థ్యానికి తోడు నిర్మాణంలో ఉన్న రెండో ఎస్‌టీపీ పనులను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ దశలో సాంకేతిక ప్రమాణాలు పాటిస్తూ, పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పనులు కొనసాగించాలన్నారు. ఈ పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ సీఈ పి.సత్యకుమారి ఉన్నారు.

## ఈ నెల 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లించండి, 50% వడ్డీ రాయితీ పొందండి

**విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):– ఈ నెల 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు ఏక మొత్తంలో చెల్లించి 50% వడ్డీ రాయితీ పొందగలరని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయలు వసూళ్లపై అద్భుతమైన అవకాశం కల్పించిందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్ను బకాయలు ఏక మొత్తంలో చెల్లించి 50% వడ్డీ రాయితిని పొందగలరని, ఈ పన్ను చెల్లింపులకు ఈ నెల 31చివరి తేదీ అని అన్నారు. మరోవైపు నగరంలో సర్కిల్ 1 పరిధిలో గల ఒన్ టౌన్, భవానీపురం ప్రాంతాల లో పన్నులు చెల్లించని పలు గృహాలకు వాటర్ ట్యాప్ కనెక్షన్లు డిస్కనెక్ట్ చేసారని అన్నారు. వారిని బకాయిలు వెంటనే చెల్లించి కనెక్షన్ పునరుద్ధరించుకోవలసిందిగా సూచించారు.సర్కిల్–2 అయోధ్యానగర్ ప్రాంతంలో పన్ను బకాయిదారుల డ్రైనేజీ కనెక్షన్ ను తొలగించారు. సకాలములో పన్ను చెల్లించిన యెడల డ్రైనేజీ కనెక్షన్ ను తిరిగి ఇచ్చుటకుగాను సంబంధిత సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. పౌరుల సౌకర్యార్థం మూడు సర్కిల్స్‌లో క్యాష్ కౌంటర్లు ప్రతిరోజు, అన్ని శెలవు దినాలలో కుడా ఈ నెల 31 వరకు ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని కమిషనర్ తెలిపారు . ఈ సౌకర్యాన్ని విజయవాడ నగర ప్రజలు వినియోగించుకొని పన్నులు సమయానికి చెల్లించగలరని అన్నారు. నగర పౌరులు సహకరించి నగర అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరారు.

### ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# యువతకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదే: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మార్చి 22 (నేటి శుభోదయ):- వైఎస్.విజయలక్ష్మి, వైఎస్.షర్మిళ చేస్తున్న విమర్శలపై సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి సరికాదని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఆదివారం ఉదయం తూర్పు లోని 4వ డివిజన్ ఏపీఐఐసీ కాలనీలో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెల్సుకుని వాటిని పరిష్కరించాల్సిందిగా కార్పోరేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేద కుటుంబాలకు చెందిన పార్టీ కార్యకర్తలకు మూడు తోపుడు బండ్లు, రెండు ప్లాట్‌ఫారమ్ రిక్షాలను గద్దె తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. రిక్షా బండ్లను బుడుగు గణపతి, సామెతల సత్యంకు, తోపుడు బండ్లను రామయ్యపు పద్మ, కిల్లారి రమణమ్మ, గొట్టం బిక్షపతిలకు అందచేశారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ కుటుంబంలో చిన్నపాటి వివాదాలు సాధారణమని, కాని ఒక బాధ్యత కలిగిన వైఎస్ఆర్ కుటుంబంలోని వైఎస్.విజయలక్ష్మి తన కుమారుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆస్తి విషయంలో మోసం చేస్తున్నాడని ఆమె స్వయంగా ప్రకటించిందన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జీవించిఉన్నప్పుడే తన మనుమలు, మనుమరాళ్ళకు ఆస్తి సమానమని స్వయంగా చెప్పారన్నారు. కాని జగన్‌మోహన్‌రెడ్డి ఆస్తులను సమంగా పంచడం లేదని స్వయంగా విజయలక్ష్మి చెప్పారన్నారు. ఆస్తి విషయంలో జగన్ తల్లిని, చెల్లిని మోసం చేశాడన్నారు. వైఎస్.వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో కూడా ముందుగా గుండెపోటుతో చనిపోయారని, తర్వాత చంద్రబాబునాయుడు హత్య చేయించారని ప్రచారం చేశారన్నారు. చివరకు సీబీఐ రిపోర్ట్‌లో జగన్‌మోహన్‌రెడ్డి చేయించారని స్పష్టమైందని ఈ విషయంపై సినిమాలు కూడా వచ్చాయన్నారు. అన్యాయ చేశామని తల్లి, చెల్లికి ఆరోపణలు చేస్తుంటే వారికి సమాధానం చెప్పకుండా నారా చంద్రబాబునాయుడిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతోనే ఉన్నారన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఉద్యోగాల భర్తీకి ఏమాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే డీఎస్సీని ప్రకటించి 17 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని, ఇప్పుడు జాబ్ క్యాలెండర్‌తో పాటుగా 10 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ కూడా ఇచ్చారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిచేసుకుంటూ వస్తోందని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. వైఎస్.జగన్ చేసిన తప్పులను గుర్తించి సరిచేసుకుని ప్రజల ఓట్లు అడగాలే కాని వారు చేసిన తప్పులను ఇతరులపైకి నెట్టడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, వడ్లపట్ల గోపాలకృష్ణ, పాతూరి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, గుండు శ్రీను, కలామ్, దుర్గారావు, సురేంద్ర, ఆంజనేయులు, పోతురాజు, రామ్‌గోపాల్, గల్లా రవి, తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఉగాది ఉత్సవం ప్రత్యేక కార్యక్రమాలు..

### - శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద నుండి బస్టాండ్ మీదుగా భారీ స్థాయిలో పాదయాత్ర..




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవ కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ ఏపీఆర్ చౌదరి, బీజేపీ మండల అధ్యక్షులు



అడపా సుధీర్ సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో కనుపూరు ప్రకృతి వైద్య ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ గొట్టిముక్కల రవివర్మ ప్రత్యేక అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నాయకులు.. కోరుకొండ మండల కేంద్రానికి హాజరైన సంఘ అభిమానులకు సంఘ సిద్ధాంతాలను వివరించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి బస్టాండ్ మీదుగా రథశీరోడ్డు వరకు పాదయాత్ర జరిపారు. ఆలయం వద్దకు చేరుకున్న తర్వాత కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## రాక్యాతండా గ్రామంలో అభివృద్ధి జోరు

### సర్పంచ్ గుగులోత్ మూర్తి

ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం రాక్యాతండా గ్రామ సర్పంచ్ గుగులోత్ మూర్తి నాయకత్వంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయి. గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు, ఇంకుడు కుంటల శుభ్రపరిచడం, కొత్త బోర్లు త్రవ్వించడం వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.అదేవిధంగా గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయం, బియ్యం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్నారు.ఈ అభివృద్ధి సేవా కార్యక్రమాల వల్ల గ్రామ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, రానున్న రోజుల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ బలమైన పోటీ ఇస్తుందని సర్పంచ్ గుగులోత్ మూర్తి ధైర్యంగా తెలిపారు.

## కుక్కల భయంతో వణికిస్తున్న వికారాబాద్ అధికారుల నిర్లక్ష్యంపై రాజేందర్ గౌడ్ హెచ్చరిక

నేటి శుభోదయ వికారాబాద్ 22 వికారాబాద్ :వికారాబాద్ నియోజకవర్గంలోని సాకేత్ నగర్‌లో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన ప్రజలను కలచివేసింది. కేవలం 7 సంవత్సరాల పసిపాప అక్షర కుక్క కాటుకు గురై తీవ్ర గాయాలపాలైన పరిస్థితి స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాజేందర్ గౌడ్ స్వయంగా వెళ్లి చిన్నారి అక్షరను కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా స్పందిస్తూ, వికారాబాద్ ప్రాంతంలో పెరుగుతున్న కుక్కల సమస్యపై అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కుక్కల దాడులకు గురైన బాధితులకు తక్షణమే ₹25,000 ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్‌కు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోతే ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని కుక్కల నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము, శీను నాయక్, శ్రీనివాస్, అజారుద్దీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

### - లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి

### - అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం

ఖమ్మం, బోనకల్లు, నేటి శుభోదయ ::: విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు.ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విక్రమార్క. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు.

## పోషకాహారమే ఆరోగ్యానికి మేలుకారి

### : న్యూట్రిషనిస్టు కుసుమకుమారి

మల్కాజ్‌గిరి, మార్చి 22:నేటి సమాజంలో అనేక మంది సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోవడం వల్ల వివిధ రకాల రోగాలకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రముఖ సీనియర్ న్యూట్రిషనిస్టు కుసుమకుమారి పేర్కొన్నారు. ఆదివారం నేరేడ్మెట్ ఓల్డ్ పీఎస్ చౌరస్తాలోని అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో నిర్వహించిన హెల్త్ అవేర్నెస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరానికి అవసరమైన ఫైబర్, ప్రోటీన్‌లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు పెరగడం, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్‌కు వచ్చే రోగులకు స్థూలకాయం నివారణ, సరైన ఆహార నియమాలు, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండేందుకు అనుసరించాల్సిన ఆహార విధానాలు, రోజువారీ వ్యాయామం ప్రాముఖ్యతను డయాగ్రామ్‌ల సహాయంతో సులభంగా వివరించారు.అనంతరం ప్రముఖ సీనియర్ నాయకులు నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ తాను అనుసరిస్తున్న న్యూట్రిషన్ డైట్ గురించి వివరించారు. శరీరంలోని ప్రతి అవయవం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహార అలవాట్లు ఎంత ముఖ్యమో, ఏ ఆహారం ఏ అవయవానికి మేలు చేస్తుందో వివరంగా తెలియజేశారు.ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అశ్విన్ డైగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు గిరి గడ్డమీది తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఆహార నియమాలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని వారు సూచించారు.

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి


### - అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

## ఉషారాణి కి స్వర్ణ నంది అవార్డు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వర్ణ నంది ఉగాది పురస్కారాల సందర్భంగా మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఘనంగా స్వర్ణ నంది అవార్డులు ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉషోదయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలిగా సేవలందిస్తున్న నీరుకొండ ఉషారాణి సమాజంలోని వివిధ రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. సమాజ సేవ పట్ల ఆమె అంకితభావం, నిరంతర కృషి, ప్రజల పట్ల ఉన్న సేవా దృక్పథం ఈ అవార్డు ద్వారా మరింత వెలుగులోకి వచ్చింది.ఇలాంటి గొప్ప విజయాన్ని సాధించిన నీరుకొండ ఉషారాణి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

## మినీ స్టేడియంలో సందడిగా 'హ్యాపీ సండే' వేడుకలు



షాద్ నగర్, నేటి శుభోదయ:షాద్‌నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో "హ్యాపీ సండే" వేడుక మినీ స్టేడియంలో ఘనంగా జరిగింది. గౌరవ చైర్మన్ బస్వం గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రజలతో కిక్కిరిసిపోయింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆదివారం రోజు ప్రత్యేకంగా గడిపారు.ఈ సందర్భంగా యోగా, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగా గురువులు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. షాద్‌నగర్‌కు చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కరాటే ప్రదర్శనలు ఇస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.అలాగే నృత్య ప్రదర్శనలు, మిమిక్రీ కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు ఆనందోత్సాహాల మధ్య 'హ్యాపీ సండే'ను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజలకు వినోదంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని షాద్‌నగర్ పురపాలక సంఘం కమిషనర్ సునీత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంతో ప్రజలు మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను ఆశిస్తున్నారు

## 24న డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గల కెరీర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ -టీ.ఎస్.కే.సి సంయుక్త ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ఇండియా ఫౌండేషన్ సహకారంతో మంగళవారం నాడు మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఫోన్ పే,కాప్ స్టన్, అపోలో ఫార్మసీ, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ ,టీమ్ లిజ్.కాం, శ్రీరాం ఫైనాన్స్,తదితర కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని తెలిపారు.2019-2025 మధ్యకాలంలో ఏదైనా డిగ్రీ పాసైన వారు, ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనడానికి అర్హులని వెల్లడించారు.విద్యర్థులు పదవతరగతి,ఇంటర్, డిగ్రీ,మెమోలు,ఆధార్ కార్డులతో ఒక సెట్ జిరాక్సులు,ఒక పాస్ పోర్ట్ ఫోటో, ఎనిమిది సెట్ల రెజ్యూమేలను నిర్వాహకులకు అందజేయాలని సూచించారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇతర వివరాలకు 9441939579,9618896949 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## చమరుక్షేత్రాలన్నీ నేడు భగ భగ మంటల్లో ధ్వంసం

### ఎర్ర సముద్రం అంత సంక్షోభాల ఆలవాలం

నౌకలన్నీ లోడుతో ఎక్కడ బాంబింగ్ చేయబడతాయో ఏ ఇరాన్ ఏ అమెరికన్ దౌర్జన్యానికి ధ్వంసానికి గురయ్యేతాయో తెలియని యుద్ధ విద్వాంశం స్థితిగతులు ప్రపంచ ఆకాశమంత నేడు ఎర్ర ఎర్రని బాంబు పొగల మోత మేఘాలన్నీ అల్లకల్లోలంగా యుద్ధభేకర వాతావరణం ఇప్పుడు భీకర క్షిపణుల డ్రోన్ల దాడితో సామ్రాజ్యవాదులు సంపదలు ఏడ ఉన్న కైవసం చేసుకుని సాగే పెద్దన్న ఆదిపత్య సాహసం దేశ దేశాలన్నీ యుద్ధ వాతావరణానికి అతలాకుతులమై ధరలు సూచి అంతరిక్షంలోనే ఖగోలాల విహారం దాకా సాగుతున్న వైనం ఏక ధ్రువ రాజకీయ బాగోతం విశ్వం వినదగిన అంశం చరిత్రపుటల్లో ట్రంపులాంటి ఉన్మాద యుద్ధం ఉన్మాది దౌర్జన్య శాసనాలు చారిత్రిక యదార్థ సత్యాన్ని ఏ దేశమైనా పచ్చిమాసియా సరిహద్దుల దేశాలన్నీ గజగజ వణుకుతున్నాయి ప్రజలంతా ఈ యుద్ధ భయంకర బాంబింకు విధ్వంసం విధ్వంసం విధ్వంసం విధ్వంసం విశ్వమంతా యుద్ధ సంక్షోభాల కాలం గీస్తున్న రేఖా చిత్రం.... డాక్టర్ అంజనా శ్రీ ఖమ్మం బోనగిరి కోట 7702537453

## మాదిగలపై కాంగ్రెస్ పార్టీలో వివక్ష ఎమ్మార్పీఎస్ తీవ్ర ఆగ్రహం

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్

నాగర్ కర్నూల్ జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ:కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల కూర లక్ష్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నాగర్‌కర్నూల్ డీసీసీ జిల్లా కమిటీపై తీవ్ర విమర్శలు చేశారు. 32 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో జిల్లాలో అధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేవలం ఒక్కరికి మాత్రమే అవకాశం ఇవ్వడం మాదిగ జాతిని అవమానించడం అని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 15 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ, నాయకత్వ పదవుల విషయంలో వారిని పక్కన పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదని, మాదిగలను అణచివేసే విధానం అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాదిగలను కేవలం కూలీలు, డప్పు వాళ్లుగా మాత్రమే చూసే దృక్కోణం సరికాదని విమర్శించారు. మాదిగలకు కూడా నాయకత్వం వహించే అర్హత ఉందని, వారి కృషితో గెలిచిన నాయకులు ఇప్పుడు వారికి అవకాశాలు ఇవ్వడంలో వెనుకడుగు వేయడం తగదని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు ఉద్దేశ పూర్వకంగా మాదిగ నాయకత్వాన్ని అణచివేస్తున్నారని ఆరోపించారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో పార్టీ నడుస్తోందని, సామాజిక న్యాయం క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాగర్‌కర్నూల్ డీసీసీ కమిటీని రద్దు చేసి, జనాభా ప్రాతిపదికన మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులుగా మాదిగ నాయకులను నియమించడంతో పాటు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే అచ్చంపేట నుంచి ప్రారంభమయ్యే నిరసనలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని హెచ్చరించారు. మాదిగల ఆత్మగౌరవంతో ఆటలాడవద్దని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, తాలూకా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

### : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### - వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

### - డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

### - మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# జుట్టు రాలడం తగ్గాలంటే
# ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..


అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు.

**జుట్టు రాలడం తగ్గాలంటే ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..**

ఝఅతీ ఖీఝశ్రీశ్రీ । అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు. ఒత్తైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలనుకునే వారు హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు జుట్టు పెరుగుదలకు అవసరమయ్యే సప్లిమెంట్స్ ను కూడా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఈ సప్లిమెంట్స్ జుట్టు పెరుగుదలలో గణణీయమైన మార్పును తీసుకు వస్తాయని వారు సూచిస్తున్నారు. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, జుట్టును మందంగా, ఒత్తుగా చేయడం, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం వంటి పనులను సప్లిమెంట్స్ నిర్వహిస్తాయని చెప్పవచ్చు. కనుక జుట్టు పెరుగుదలకు అవసరమైన వివిధ రకాల సహజ సప్లిమెంట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### బయోటిన్..

జుట్టు పెరుగుదలకు మద్దతు ఇచ్చే వాటిల్లో బయోటిన్ ఒకటి. జుట్టు నిర్మాణానికి అవసరమయ్యే కెరాటిన్ అనే ప్రోటీన్ ను సంశ్లేషణ చేయడంలో ఈ బి విటమిన్ సహాయపడుతుంది. చాలా మంది బయోటిన్ లోపంతో బాధపడుతూ ఉంటారు. దీంతో జుట్టు రాలడం, పలుచగా తయారవ్వడం, జుట్టు విరిగిపోవడం వంటివి జరుగుతాయి. జుట్టు సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఆహారంలో గుడ్లు, గింజలు, తృణ ధాన్యాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఈ విటమిన్ లోపంతో మరింత ఎక్కువగా బాధపడే వారు బయోటిన్ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల జుట్టు సమస్యల నుండి సులభంగా బయటపడవచ్చు. సా పాల్మెట్టో అనే సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా బట్టతలతో బాధపడే వారు ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ సప్లిమెంట్ జుట్టు రాలడాన్ని తగ్గించడంతో పాటు జుట్టు తిరిగి పెరిగేలా ప్రోత్సహిస్తుంది. బట్టతలతో బాధపడే వారు ఎక్కువగా సింథటిక్ చికిత్సలను తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారు సా పాల్మెట్టో సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా చికిత్స అవసరం లేకుండా సహజంగా తిరిగి జుట్టును పొందవచ్చు.



### అశ్వగంధ..

జిన్సెంగ్ ( అశ్వగంధ) ను సాంప్రదాయ వైద్యంలో చాలా కాలంగా వాడుతున్నారు. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలకు రక్తప్రసరణ పెరుగుతుంది. జుట్టు కుదుళ్లు బలంగా తయారవుతాయి. జుట్టు తెల్లగా మారడాన్ని అకాల బూడిద రంగును నివారించడంలో జిన్సెంగ్ ఎంతో సహాయపడుతుంది. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం ద్వారా లేదా జుట్టుకు అప్లై చేయడం ద్వారా ఒత్తుగా, ఆరోగ్యవంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా వయసు పెరిగే కొద్ది కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల జుట్టు కుదుళ్ల బలహీనపడతాయి. జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలచర్మం ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు బలంగా తయారవుతుంది.

### రోజ్‌మేరీ ఆయిల్..

జుట్టు రాలడాన్ని తగ్గించడంలో రోజ్‌మేరీ ఆయిల్ కూడా చక్కగా పని చేస్తుంది. జుట్టు సాంద్రతను గణనీయంగా పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, చుండ్రు సమస్యను తగ్గించడంలో, మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో రోజ్‌మేరీ ఎంతో సహాయపడుతుంది. ఈ మధ్యకాలంలో జుట్టు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత, రసాయనాలు కలిగిన ప్రొడక్ట్స్ ను వాడడం, ఒత్తిడి వంటి వివిధ కారణాల వల్ల జుట్టు రాలడం ఎక్కువవుతోంది. ఇటువంటి సమస్యలతో బాధపడే వారు ఆయా చెప్పిన సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ఈ సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు సమస్యలు తగ్గడంతో పాటు మొత్తం జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతమైన, ఒత్తైన, కాంతివంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చని వైద్యులు ు.

## ఈ పానీయాలు ఆల్కహాల్ కంటే హానికరం తెలుసా..?



చాలామంది ఆల్కహాలమాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. చాలామంది ఆల్కహాల్ ) మాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒక భాగం. కిడ్నీలు ఫిల్టర్లుగా పనిచేస్తాయి. అంతే కాదు శరీరం నుంచి వ్యర్థాలు, విషాన్ని తొలగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో తోడ్పడుతాయి. అందుకే మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు శరీరంలో విషపదార్థాలు పేరుకుపోయి అలసట, వాపు, వికారం, శ్వాసలోపం, రక్తహీనత, రక్తపోటు పెరుగుదల, నిద్రలేమి లాంటి లక్షణాలు కనిపిస్తాయి.ఎందుకంటే కిడ్నీలు శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం శరీర ఆరోగ్యానికి చాలా ముఖ్యం. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే దూరం పెట్టాల్సిన డ్రింక్స్ ఏవో ఇప్పుడు చూద్దాం.. ముఖ్యంగా ఎనర్జీ డ్రింక్స్ కిడ్నీలకు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని, వాటికి దూరంగా ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో ఎనర్జీ డ్రింక్స్ తాగేవారి సంఖ్య పెరుగుతోంది. తరచూ ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడంవల్ల కిడ్నీలు దెబ్బతింటాయి. అంతేకాదు ఈ డ్రింక్స్ కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఎనర్జీ డ్రింక్స్ గురించి హెచ్చరించింది. ఇక మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లైతే ఆ ఎనర్జీ డ్రింక్స్ జోలికి అస్సలే వెళ్లకుండా ఉండటం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.ఎనర్జీ డ్రింక్స్‌ను దూరం పెట్టడంతోపాటు రోజూ కావాల్సిన నీళ్లు తాగడం ద్వారా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. అల్లం నీరు, హెర్బల్ టీ తాగడం ద్వారా కూడా మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు.

## నిమ్మ, నారింజ వంటి పండ్లలోని విత్తనాలను తినవచ్చా..? తింటే ఏమవుతుంది..?



చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి.

చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ గింజలను పడేస్తూ ఉంటారు. కానీ కొన్నిసార్లు అనుకోకుండా ఈ గింజలను మింగేస్తూ ఉంటారు. ఈ గింజలను మింగిన తరువాత గింజలను మింగామే అని భయపడుతూ ఉంటారు. వీటి వల్ల ఏదైనా హాని కలుగుతుందో ఏమో అని భయపడుతూ ఉంటారు. అయితే ఈ గింజలను అనుకోకుండా మింగినా భయపడాల్సిన పని లేదని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ విత్తనాల పైన పొర హానికర సమ్మేళనాలు విడుదల అవ్వకుండా నిరోధిస్తుంది. కనుక వాటిని మింగినా భయపడాల్సిన పని లేదు. అవి జీర్ణం అవ్వకుండా అలాగే మన శరీరం గుండా మలం ద్వారా బయటకు వెళ్లిపోతాయి.

### పేగుల్లో ఇబ్బందులు..

అలాగే కొందరికి ఈ గింజలను తీసుకోవడం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అని సందేహం వస్తూ ఉంటుంది. అయితే వీటిని తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ వాటి గింజలు ఎటువంటి లాభాలను అందించవు కనుక వాటిని తీసుకోకుండా ఉండడమే మంచిది. ఇక ఈ సిట్రస్ గింజలను ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల పేగులకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. వాపుతో పాటు జీర్ణవ్యవస్థలో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. ఈ గింజలకు బయటి పొర గట్టిగా ఉంటుంది కనుక ఇవి జీర్ణం అవ్వకుండా శరీరం గుండా అలాగే బయటకు వెళ్తాయి. ఒకవేళ వీటిని నమలినా, చూర్ణం చేసినా అవి తక్కువ మొత్తంలో హైడ్రోజన్ సైనైడ్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఈ రసాయనం శరీరం ఆక్సిజన్ ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. వీటిని ఉద్దేశపూర్వకంగా ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ప్రమాదం కలిగే అవకాశం ఉంది. వికారం, తలనొప్పి, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి.

### పెద్దలకు ఎలాంటి ప్రమాదం లేదు..

ఈ గింజలను ప్రమాదవశాత్తు తీసుకోవడం వల్ల పెద్దల్లో ఎటువంటి ప్రమాదం కలగదని వైద్యులు చెబుతున్నారు. ఇక సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, ఫ్లేవనాయిడ్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్ఫెక్షన్ లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందవచ్చు. కనుక రోజువారి ఆహారంలో భాగంగా సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

## ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లను అసలు తినకూడదు..



మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ పండును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే దానిమ్మ అందరికీ ఒకేవిధమైన ప్రయోజనాలను అందించదని వైద్యులు చెబుతున్నారు. కొందరికి దీనిని తీసుకోవడం ద్వారా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే కొందరు ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడుతూ ఉంటారు. దానిమ్మ గింజలు ఈ మందులతో కలిసి శరీరానికి ఎక్కువ హానిని కలిగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపడవని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మపండ్లకు ఎవరెవరు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.

హైపోటెన్షన్ ఉంటే..

దానిమ్మ పండ్లల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. రోజుకు 300 ఎమ్ఎల్ దానిమ్మరసాన్ని తీసుకోవడం వల్ల రెండు నెలల్లో దాదాపు 5 ఎఎంస్త్ర వరకు సిస్టోలిక్ రక్తపోటు, దాదాపు 3 ఎఎంస్త్ర డయాస్టొలిక్ రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే హైపోటెన్షన్ తో బాధపడే వారు వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గే అవకాశం ఉంది. కొన్నిసార్లు దృష్టి లో ఎ ం , మూర్ఛ, తీవ్రమైన సందర్భాల్లో షాక్ వచ్చే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ ఏసీఈ ఇన్హిబిటర్లు, స్టాటిన్స్, బీటా బ్లాకర్స్, యాంటీకోగ్యులెంట్స్ వంటి మందులతో సంకర్షణ చెందుతుంది. దానిమ్మ పండులో ఉండే సమ్మేళనాలు ఈ మందులను కాలేయం ప్రాసెస్ చేసే విధానాన్ని నెమ్మదిస్తాయి. దీంతో మందులు శరీరంలో ఎక్కువ సమయం ఉండడం వల్ల శరీరంలో ఔషధ స్థాయిలు పెరుగుతాయి. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎక్కువవుతాయి. గుండె సమస్యలతో బాధపడే వారికి, దీర్ఘకాలిక మందులు తీసుకునే వారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

రక్తం గడ్డ కట్టే విధానంపై..

దానిమ్మపండ్లు రక్తం గడ్డకట్టే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. కనుక శస్త్రచికిత్స జరగడానికి ముందు కనీసం రెండు వారాల పాటు దానిమ్మ పండ్లను తీసుకోకూడదని వైద్యులు చెబుతూ ఉంటారు. అంతేకాకుండా అనస్థీషియా మందులతో కూడా ఇవి సంకర్షణ చెందుతాయి. దీంతో శస్త్ర చికిత్స సమయంలో రక్తస్రావం ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. అలాగే దానిమ్మ పండ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. కానీ సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్న వారిపై ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ పండ్లలో టానిన్లు ఉంటాయి. ఇవి పేగు పొరలకు చికాకును కలిగిస్తాయి. ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఇవి గట్టిగా ఉంటాయి. త్వరగా జీర్ణం కావు. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. అంతేకాకుండా దానిమ్మ పండ్లు కొందరిలో అలర్జీని కలిగించే అవకాశం ఉంది. దురద, ముఖం వాపు రావడం, దద్దుర్లు, తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆహార అలర్జీ ఉన్న వారిలో దానిమ్మతో క్రాస్ రియాక్షన్ లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ అందరికి ఇవి అనుకూలంగా ఉండవని వైద్యులు చెబుతున్నారు. అలర్జీ ఉన్న వారు, శస్త్రచికిత్స షెడ్యూల్ చేయబడిన వారు, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్న వారు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు వీటిని తీసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండ్లు

## భోజనానికి ముందు వీటిని తింటే బరువు ఇట్టే తగ్గుతారు..!

చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చక్కటి ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. అలాగే చాలా మందికి వీటిని ఏ సమయంలో తీసుకోవాలి అనే సందేహం కూడా కలుగుతూ ఉంటుంది. గరిష్ట ఫైబర్ ప్రయోజనాల కోసం చియా విత్తనాలను ఏ సమయంలో తీసుకోవాలి.. ఎంత మోతాదులో తీసుకోవాలి.. వీటిని ఎలా తీసుకోవడం వల్ల మేలు కలుగుతుందో.. వైద్యుల మాటల్లో తెలుసుకుందాం.



### బరువు తగ్గేందుకు..

ఒక టేబుల్ స్పూన్ చియా విత్తనాల్లో సుమారు 4 నుండి 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిలో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్ లు ఉంటాయి. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ప్రేగు కదలికలను

## పాటలు వింటూ పరుగు!



ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

### పాటలు వింటూ పరుగు!

ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఇవి రెండూ కలిస్తే.. ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. కార్టిసాల్ స్థాయులు తగ్గి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. పాటలు వినడం వల్ల.. శారీరక అలసట నుంచి మెదడు దృష్టి మళ్లుతుంది. దీనివల్ల కండరాల నొప్పి తక్కువగా అనిపిస్తుంది. ఫలితంగా, మరింత ఎక్కువ సమయం, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామాలు చేసే అవకాశం ఉంటుంది. హెడ్‌ఫోన్స్ పెట్టుకొని పాటలు వినడం వల్ల.. బయటి శబ్దాలు మీ దృష్టికి రాకుండా ఉంటాయి.

దాంతో, మీ ఫోకస్ అంతా వ్యాయామంపైనే కేంద్రీకృతం అవుతుంది. పాటల్లోని బీట్స్ కూడా మీ కదలికలను నియంత్రిస్తుంటాయి. ఫాస్ట్‌బీట్ పాటలు వింటుంటే.. మీకు తెలియకుండానే మీ అడుగుల వేగం పెరుగుతుంది. ఉత్తేజపరిచే పాటలు వింటున్నప్పుడు శరీరంలో సహజంగానే డోపమైన్, సెరోటోనిన్ వంటి ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి బద్ధకాన్ని వదిలిస్తాయి. వ్యాయామంపై ఆసక్తిని పెంచుతాయి. ఒంటరిగా, రాత్రి వేళల్లో వాకింగ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల.. భద్రతా భావం కలుగుతుంది.

# సాయం కోరి మోసం చేసిన స్నేహితుడు..

## రూ.7 కోట్ల సైబర్ నేరంలో ఇరుక్కున్న ఇంజినీరింగ్ విద్యార్థి..!



ఈజీ మనీకి అలవాటు పడిన ఆశిశ్ అనే ఓ విద్యార్థి తన స్నేహితుడైన ఇంజినీరింగ్ విద్యార్థికి అబద్ధం చెప్పి సాయం కోరాడు. అతడిని నమ్మి సాయం చేసిన ఇంజినీరింగ్ విద్యార్థి రూ.7 కోట్ల సైబర్ నేరం లో ఇరుక్కున్నాడు. కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఈ ఘటన తాజాగా చోటుచేసుకుంది. జఎవతీ ఎతీఅఎవ : ఈజీ మనీకి అలవాటు పడిన ఆశిశ్ (ూంష్ట్రఅంష్ట్ర) అనే ఓ విద్యార్థి తన స్నేహితుడైన ఇంజినీరింగ్ విద్యార్థికి అబద్ధం చెప్పి సాయం కోరాడు. అతడిని నమ్మి సాయం చేసిన ఇంజినీరింగ్ విద్యార్థి రూ.7 కోట్ల సైబర్ నేరం లో ఇరుక్కున్నాడు. కర్ణాటక రాజధాని బెంగళూరు లో ఈ ఘటన తాజాగా చోటుచేసుకుంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఆశిష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఎలా జరిగిందో బయటపడింది.వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరులోని ఓ ప్రముఖ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న 19 ఏళ్ల విద్యార్థికి నవంబర్‌లో అతడి స్నేహితుడు ఆశిష్ ఫోన్ చేశాడు. తన బ్యాంకు ఖాతాలో తగినంత బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకపోవడం వల్ల తన ఖాతా బ్లాక్ అయ్యిందని, కొద్దిరోజులపాటు వినియోగించుకోవడానికి ఒక బ్యాంకు ఖాతా ఇవ్వాలని కోరాడు. ఏడాదిగా పరిచయం ఉండడంతో.. ఇంజినీరింగ్ విద్యార్థి తన కర్ణాటక గ్రామీణ బ్యాంక్ పాస్‌బుక్, ఏటీఎం కార్డ్, నెట్ బ్యాంకింగ్ వివరాలు, ఖాతాకు లింక్ చేసి ఉన్న ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్ వివరాలను స్నేహితుడికి పంపించాడు.ఈ క్రమంలో ఫిబ్రవరి 20న విద్యార్థిని సంప్రదించిన కర్ణాటక గ్రామీణ బ్యాంక్ అధికారులు అతడి ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు జరిగినట్లు తెలుపడంతో విస్తుపోయాడు. షెల్ కంపెనీ పేరుతో కేవలం రెండు రోజుల్లోనే సైబర్ నేరగాళ్లు విద్యార్థి ఖాతా నుంచి రూ.7 కోట్లను వివిధ ఖాతాలకు మళ్లించినట్లు వెల్లడించారు. దాంతో ఇంజినీరింగ్ విద్యార్థి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన పోలీసులు బాధితుడి స్నేహితుడు ఆశిష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా విషయం బయటకు వచ్చింది.ఇంజినీరింగ్ విద్యార్థి దగ్గర తీసుకున్న ఖాతా వివరాలను ఆశిష్ విదేశాల్లోని సైబర్ నేరగాళ్లకు విక్రయించినట్లు తెలిపాడు. దాంతో పోలీసులు వెంటనే సదరు ఖాతాను బ్లాక్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ఎ.ఐ అవకాశాలు.. ఆందోళనలు..



దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా అనేక కీలకాంశాలు తెరమీదకు వచ్చాయి. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకంగా మారాయి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ (ఫౌండేషన్ మోడల్) కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే నిలబడిపోయాం. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అన్ని అంశాలకు అమెరికా వైపు చూసే నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోవడం అనుమానమే! అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఇప్పటి వరకు అటువంటి ప్రకటన ఏదీ కేంద్ర ప్రభుత్వం నుండి వెలువడకపోవడమే ఈ అనుమానానికి కారణం. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే! ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడతాయట! ఒక వార్తా సంస్థకు ఇచ్చిన 'ప్రత్యేక' ఇంటర్వ్యూలో 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఈ మాటలు ఎలా ఉన్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండగా, మన దేశంలో మోడీ సర్కారు ఈ రంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేయనుందన్న విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి.

మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను అందరితో చర్చించి పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అదే విధంగా దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

## విద్యాశాఖ, ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : 8వ తరగతి సోషల్ టెక్ట్స్‌బుక్‌లో "న్యాయవ్యవస్థలో అవినీతి" అనే అధ్యాయాన్ని చేర్చినందుకు విద్యాశాఖ కార్యదర్శి మరియు ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లానీకి సుప్రీంకోర్టు గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కోర్టు ధిక్కారం లేదా ఇతర చట్టాల కింద చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని నోటీసుల్లో పేర్కొంది. ఎన్‌సిఇఆర్‌టి 8వ తరగతి సోషల్ టెక్ట్స్‌బుక్‌లో ముద్రించిన వివాదాస్పద అధ్యాయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన సంగతి తెలిసిందే. అభివృద్ధి బృందంలోని సభ్యులందరి పేర్లు, అర్హతలు మరియు యోగ్యతా పత్రాలు సహా అధ్యాయాన్ని ఆమోదించిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్స్ కమిటీ వివరణాత్మక రికార్డులను సమర్పించాలని ఎన్‌సిఇఆర్‌టిని ఆదేశించింది. "వారు తుపాకీ పేల్చారు.. న్యాయవ్యవస్థ నేడు రక్తసిక్తమవుతోంది" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్‌సిఇఆర్‌టి టెక్ట్స్ బుక్స్‌పై, డిజిటల్ విభాగంపై కూడా పూర్తి నిషేధం విధించింది. ఎన్‌సిఇఆర్‌టి క్షమాపణలు చెప్పినప్పటికీ.. సుమోటోగా విచారణను నిలిపివేసేందుకు ధర్మాసనం నిరాకరించింది. పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విభాగంపై కూడా పూర్తి నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. ఈ ఉత్తర్వులను మీరిన ఏ చర్య అయినా న్యాయపరిపాలనలో ప్రత్యక్ష జోక్యంగా పరిగణించబడుతుందని, కోర్టు ధిక్కారానికి దారితీస్తుందని హెచ్చరించింది.

## ఈడి విచారణకు హాజరైన అనిల్ అంబానీ

న్యూఢిల్లీ : రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) విచారణకు హాజరయ్యారు. రూ.40 వేల కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసం కేసులో ఈడి విచారణ చేపడుతోంది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఫిబ్రవరి 26న హాజరుకావాలని ఇటీవల ఈడీ ఆయనకు సమన్లు జారీ చేసింది. దీంతో ఉదయం 10:30 గంటలకు ఆయన సెంట్రల్ ఢిల్లీలోని ఫెడరల్ దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బుధవారం అనిల్‌కు చెందిన ముంబయి నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకుంది. ఈ నివాసం విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనా. తాజా వాటితో కలిపి ఈ కేసులో మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రూ.15,700 కోట్లకు చేరింది. అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు రూ.వేల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను తీసుకుని, మోసానికి పాల్పడ్డారని ఈడి కేసు నమోదు చేసింది. గతేడాది ఆగస్టులో అనిల్ అంబానీ ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

# గాలి నుంచి నీరు!

నీరు. సకల జీవరాశులకు ప్రాణాధారం. అలాంటి నీటి లభ్యత ప్రపంచవ్యాప్తంగా నానాటికీ ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీటికి దేశాలన్నీ కటకటలాడే రోజు ఎంతో దూరంలో లేదని పలు సర్వేలు ఘోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అత్యంత స్వచ్ఛమైన నీటిని నేరుగా గాలి నుంచే సులువుగా తయారు చేసుకునే టెక్నాలజీని నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ ఒమర్ యాగీ అభివృద్ధి చేశారు. భారీ ప్లాంట్లు, పరికరాల అవసరం లేకపోవడం దీని ప్రత్యేకత. ఇందుకోసం కేవలం ఒక షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే యంత్రాన్ని యాగీ రూపొందించారు. ఒక్కో యంత్రం సాయంతో రోజుకు కనీసం 1,000 లీటర్ల నీటిని నేరుగా గాలి నుంచే ఒడిసిపట్టవచ్చు! అంతేకాదు, అత్యంత పొడి వాతావరణంతో కూడిన ఎడారి ప్రాంతాల్లో కూడా ఈ పరిజ్ఞానం భేషుగ్గా పని చేస్తున్నట్టు తేలింది! దీన్ని ప్రపంచపు దాహార్తిని తీర్చగల కీలక పరిణామంగా భావిస్తున్నారు.

రెటిక్యులర్ కెమిస్ట్రీతో...

గాలి నుంచి నీటిని సేకరించడంపై చేసిన పరిశోధనలకు ప్రొఫెసర్ యాగీకి 2025లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. కాలిఫోరి?నయాకు చెందిన ఆయన సొంత డీప్‌టెక్ కంపెనీ అటోకో గాలి నుంచి నీటిని సేకరించే టెక్నాలజీపై చాలాకాలంగా పరిశోధనలు చేస్తోంది. ఎడారుల వంటి అత్యంత పొడి వాతావరణంలో కూడా గాలి నుంచి అతి సులువుగా నీటిని తయారు చేయగల పారిశ్రామిక యంత్రాన్ని అటోకో తాజాగా రూపొందించింది. రెటిక్యులర్ కెమిస్ట్రీగా పిలిచే సాంకేతికత సాయంతో ఈ అద్భుతాన్ని సాధించింది. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంఓఎఫ్)లను రూపొందించింది. నానో టెక్నాలజీ సాయంతో రూపొందిన ఈ ఎంఓఎఫ్‌లను ఒకరకంగా నీటిని పీల్చుకునే స్పాంజీలతో పోల్చవచ్చు. కాకపోతే ఇవి అత్యాధునిక అణు స్పాంజీలన్నమాట. గాలిలోని తేమను, కనిపించని వాయువులను ఇవి శోషించుకుంటాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంప్రదాయిక అట్మ?మస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ) ద్వారా గాలి నుంచి నీటిని సేకరించే ప్రక్రియ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడినది. అందులో గాలిలోని తేమను నీటి బిందువులుగా మార్చే శీతలీకరణ స్థాయిని రాబట్టేందుకు సమీప వాతావరణం మొత్తాన్నీ కూలింగ్ ప్రక్రియ సాయంతో చల్లబరచాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆ యంత్రాలు భారీగా విద్యుత్‌ను వాడుకుంటాయి. కానీ ఎంఓఎఫ్‌లకు ఇలాంటివేమీ అవసరముండవు. అధిశోషణంగా పిలిచే సహజ ప్రక్రియ ద్వారా గాలిలోని నీటి అణువులను అవి నేరుగా ఆకర్షిస్తాయి. గాలిని బలవంతంగా చల్లబరిచే అవసరం లేకుండా గాలిలోని నీటి అణువులను ఎంఓఎఫ్‌లు నేరుగా తమకేసి ఆకర్షించుకుంటాయి.



మరోలా చెప్పాలంటే అవి రసాయనిక అయస్కాంతాల్లా పని చేస్తాయి. దాంతో నీటి అణువులు వాటి ఉపరితలాలపైకి వచ్చి అతుక్కుపోతాయి. యాగీ సరికొత్త రెటిక్యులర్ కెమిస్ట్రీ టెక్నాలజీకి మొత్తానికీ ఇదే అత్యంత కీలకం. అలా అతుక్కున్న నీటి అణువులను కొద్దిపాటి వేడి సాయంతో వాటిని ఎప్పుడు కావలిస్తే అప్పుడు కంటైనర్‌లోకి ఒడిసిపట్టుకోవచ్చు. అలా ఎలాంటి కాలుష్యమూ లేని అత్యంత స్వచ్ఛమైన నీరు సమకూరుతుంది. అంతేకాదు, ఈ ప్రక్రియంతా భారీ యంత్రాల బాదరబందీ లేకుండా అత్యంత సులువుగా, సహజంగా జరిగిపోతుంది. పైగా సూర్యుని నుంచి వచ్చే వేడి సాయంతోనే పని పూర్తవుతుంది. కనుక విద్యుత్కేంద్రాలు, భారీ పైపుల వంటివాటి అవసరమే ఉండదు! నీటికొరత ఉన్న ప్రాంతాల్లో షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే ఎంఓఎఫ్ యంత్రం బిగించుకుంటే చాలన్నమాట.

ఎడారి నేలల్లోనూ...

సాంప్రదాయిక పద్ధతుల్లో గాలి నుంచి నీటిని తయారు చేయాలంటే తేమ శాతం కనీసం 45కు మించి ఉండాల్సిందే. లేదంటే అవి చేతులెత్తేస్తాయి. కనుక ఎడారుల వంటి అత్యంత పొడి ప్రదేశాలకు అవి పనికిరావు. కానీ గాల్లో తేమ 20 శాతం కంటే తక్కువగా ఉన్నా యాగీ టెక్నాలజీ భేషుగ్గా పని చేస్తుందని తేలింది. అంటే ఎన్నడూ వర్షమే కురవని, అత్యంత వేడి గాలులతో కూడిన ప్రాంతాల్లో కూడా దాని సాయంతో నీటిని తయారు చేసుకోవచ్చన్నమాట. ఎడారుల్లో గాలిలో నీటి అణువులు చాలా తక్కువగా ఉంటాయి. అటోకో రూపొందించిన ఎంవోఎఫ్‌లు రసాయన అయస్కాంతాలు తేమ 10 శాతం మాత్రమే ఉండే అత్యంత పొడి వాతావరణంలో కూడా నీటి అణువులను తమకేసి ఇట్టే ఆకర్షిస్తాయి.

భారత్‌లోనూ...

భారత్‌లో కూడా గాలి నుంచి నీటి తయారీకి అక్వో అనే దేశీయ కంపెనీ అట్మాస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ)ను తయారు చేసింది. ఇవి అధునాతన సంక్షేపణ పరిజ్ఞానం సాయంతో పని చేస్తాయి. అవి గాలిని లోనికి పీల్చుకుంటాయి. అందులోని దుమ్ము, ధూళి వంటివాటిని తొలగించి శీతలీకరణ స్థాయికి చల్లబరిచి నీటిని సేకరిస్తాయి. దాన్ని కార్బన్ ఫిల్టరేషన్, యూవీ స్టెరిలైజేషన్ వంటి పలు దశల్లో శుభ్రపరిచి వినియోగానికి అనువుగా మారుస్తారు. అక్వో ఇప్పటికే మధ్యప్రదేశ్‌లోని హర్దువా మంగ్రా ప్రాంతంలో 1,500 మంది దాహార్తిని తీరుస్తోంది. హల్దియా రిఫైనరీకి ఈ పద్ధతిలో నీటిని సరఫరా కూడా చేస్తోంది. కాకపోతే ఈ విధానంలో నీటి ఉత్పత్తి ఉష్ణోగ్రత, గాల్లో తేమపై ఆధారపడి ఉంటుందని అక్వో వ్యవస్థాపకుడు, సీఈఓ నవ్‌కరణ్ సింగ్ బగ్గా వివరించారు. ఉ సాక్షి, నేషనల్ డెస్క్

..ఆ నేపథ్యమే ప్రేరణ

ప్రొఫెసర్ యాగీది అత్యంత దయనీయమైన నేపథ్యం. ఆయన జోర్డాన్‌లోని శరణార్థి శిబిరాల్లో పెరిగారు. నీటికి తీవ్ర కటకట అక్కడ అత్యంత సాధారణ దృశ్యం. దాంతో పెరిగి పెద్దవాడయ్యే క్రమంలో యాగీ నిత్యం దాహార్తినే చవిచూస్తూ వచ్చారు. తర్వాతి తరాలు తనలా గొంతెండి అల్లాడకుండా ఏదో చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నానని చెబుతారాయన. ఆ తపనతోనే రసాయన శాస్త్రంలో విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. తన కెరీర్‌ను దానికే అంకితం చేశారు.

ఎన్నెన్ని ఉపయోగాలో...!

యాగీ రూపొందించిన వినూత్న ఎంఓఎఫ్ యంత్రాన్ని ప్రపంచానికి నీటి కొరతను సమూలంగా తీర్చగల వరదాయినిగా చెప్పవచ్చు...దనీటికొరత ఇప్పటికే అతి పెద్ద ప్రపంచ సమస్యల్లో ప్రధానమైనదిగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మంది సురక్షిత తాగునీటి సౌకర్యానికి దూరమైనట్టు ఐరాస చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎంఓఎఫ్ యంత్రాలు గేమ్‌చేంజర్లు కాగలవు. ఎందుకంటే గాలిలోని నీటి పరిమాణం ప్రపంచంలోని అన్ని నదుల్లోని నీటి కంటే ఏకంగా ఆరు రెట్ల అధికమని పలు అధ్యయనాలు తేల్చాయి. కనుక గాలి నుంచే నేరుగా నీటిని ఒడిసిపట్టుకోగలిగితే దాహార్తి సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చు. పైగా ఈ పద్ధతి ద్వారా అత్యంత స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి వస్తుంది. పాతాళాన్ని తాకిన భూగర్భ జలాలపై, వాటర్ ట్యాంకులపై ఆధారపడటం తగ్గిపోతుంది.

# చివర్లోనూ చిక్కులు!

ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో చేపట్టిన పాలుమూరు-- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గ్రహణం వీడడం లేదు. కర్వెన మినహా చివరి దశలో ఉన్న నాలుగు రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌ల పనులు కొన్నిచోట్ల నత్తనడకన సాగుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో పూర్తిగా అటకెక్కాయి. నిధులు, పరిహారం చెల్లింపు సమస్యలే ఇందుకు ప్రధాన కారణం కాగా.. పనుల పూర్తికి సర్కారు మరోసారి డెడ్‌లైన్ (వచ్చే మార్చి) పొడిగించక తప్పని పరిస్థితి నెలకొంది.

చివరి దశలో 4 రిజర్వాయర్ల పనులు

మొదటి దశలో ఐదు రిజర్వాయర్లు.. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్‌లో అంజనగిరి (6.80 టీఎంసీలు), వనపర్తి జిల్లా ఏదులలో వీరాంజనేయ (6.55 టీఎంసీలు), నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వట్టెంలో వెంకటాద్రి (16.58 టీఎంసీలు), మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కర్వెనలో కురుమూర్తిరాయ (19.15 టీఎంసీలు), జడ్చర్ల మండలంలోని ఉద్దండాపూర్ (15.91 టీఎంసీలు) నిర్మాణం చేపట్టారు. కర్వెన మినహా (ఇక్కడ నీళ్లు ఎత్తిపోయాల్సిన అవసరం లేదు) నాలుగు చోట్ల పంప్‌హౌస్‌లు నిర్మించారు. మొత్తంగా సుమారు ఏడాదిన్నర క్రితమే అంజనగిరి 100 శాతం, వీరాంజనేయ 95, వెంకటాద్రి 90, కర్వెన 80 శాతం మేర పనులు పూర్తయ్యాయి. ఏదులలో రిజర్వాయర్ కట్టకు రివిట్‌మెంట్, ఉద్దండాపూర్‌లో పంప్‌హౌస్ తవ్వకం, హెడ్ రెగ్యులేటరీ పనులు పూర్తి కాగా.. సర్జ్‌పూల్, పంప్‌హౌస్ కాంక్రీట్ పనులు పూర్తి చేయాల్సి ఉంది.

ఆ 2.5 కి.మీ. పనులు పూర్తయితే జలకళ

నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఏదుల రిజర్వాయర్ వరకు 16 కి.మీ.,ల సొరంగం పూర్తయింది. 8.3 కి.మీ.ల ఓపెన్ కెనాల్ నుంచి నీటిని తరలించాలి. ఇందులో కుడికుళ్ల, తిర్నాంపల్లి మధ్య 2.5 కి.మీ.,ల మేర మాత్రమే పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ సుమారు 15 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగించాల్సి ఉండగా పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే నార్లాపూర్ నుంచి కర్వెన వరకు అంటే నాలుగు రిజర్వాయర్లను నీటితో నింపే అవకాశం ఉంది.

ఇంకా అసంపూర్తిగా ఉన్నవి..

మొత్తం 18 ప్యాకేజీలకు గాను ప్యాకేజీ--12లో వట్టెం నుంచి కర్వెన వరకు ఓపెన్ కెనాల్ పనులు ఒక శాతుమే మిగిలాయి. ప్యాకేజీ--4లో నార్లాపూర్ నుంచి ఏదుల వరకు టన్నెల్ నిర్మాణం



పూర్తి కాగా.. 2.74 కి.మీ. మేర గ్యాంట్రీ లైనింగ్ పూర్తి కావాలి. ప్యాకేజీ--7లో ఏదుల నుంచి వట్టెం వరకు 14.853 కి.మీ మేర (ఎడమ), 5.287 కి.మీ.,ల మేర (కుడి) సొరంగాల గ్యాంట్రీ లైనింగ్.. 2.94 కి.మీ.,ల మేర ఎడమ.. 0.339 కి.మీ.,ల మేర కుడి సొరంగం బెడ్ లైనింగ్ పనులు పూర్తికావాల్సి ఉంది.

తాగునీటి పనులు మాత్రమే..?

నార్లాపూర్ పంప్‌హౌస్‌లో ప్రత్యామ్నాయంతో కలుపుకొని మొత్తం 8 మోటార్లు కాగా ఇప్పటివరకు 4 అమర్చారు. నెలరోజుల్లో 2, 3, 4 పంప్‌ల డ్రైరన్ చేపట్టనున్నారు. ఏదులలో 10 మోటార్లకు గాను ఐదింటిని డ్రైరన్‌కు సిద్ధం చేశారు. వట్టెంలో 10 మోటార్లకుగాను నాలుగింటి డ్రైరన్ పూర్తవగా.. ఐదోది డ్రైరన్‌కు సిద్ధంగా ఉంది. ఉద్దండాపూర్‌లో ఆరింటికి మూడింటి పనులు కొనసాగుతున్నాయి. అయితే ఈ పనులను తాగునీటి అవసరాలకు ఉపయోగపడేవేనని స్పష్టమవుతోంది.

నిధులు, పరిహార సమస్యలు..

నార్లాపూర్, ఏదులలో రిజర్వాయర్ల పరిధిలో ఇళ్లు, భూములు కోల్పోయిన ముంపు ప్రాంతాల నిర్వాసితులకు సంబంధించి పరిహార సమస్యలు ఉన్నాయి. బండరావిపాకులలో 18 ఏళ్లు నిండిన వారికి 300 ప్లాట్లు ఇవ్వాల్సి ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతోపాటు పరిహారం పక్కదారి పట్టిందంటూ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడంతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. అలాగే కొల్లాపూర్ మండలంలోని ముంపు ప్రాంతాలైన సున్నపుతండా, ఒడ్డె గుడిసెల్లో నిర్వాసితులకు పరిహారం చెల్లించలేదు. ఫలితంగా ఆయా ముంపు ప్రాంతాల వారు ఖాళీ చేయకుండా అక్కడే నివసిస్తున్నారు. దీంతో ఆయా రిజర్వాయర్ల పరిధిలో మోటార్ల డ్రైరన్‌కు సిద్ధంగా ఉన్న ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది. వట్టెంలో సుమారు రూ.200 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉండడంతో పనులు ముందుకు కదలడం లేదని తెలుస్తోంది.

ప్రాజెక్టు వివరాలు

పరిపాలన అనుమతులు: 10.06.2015

లబ్ధి పొందే జిల్లాలు: 6 (నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ)

పనుల ప్రారంభం: 2015 జూన్ 11(భూత్పూర్ మండలం కర్వెనలో ప్రాజెక్టు పైలాన్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు)

సాగు నీరందించే లక్ష్యం : 12.30 లక్షల ఎకరాలు

తాగునీరు అందే ప్రాంతాలు: 70 మండలాలు, 1,226 గ్రామాలు

వ్యయ వివరాలు ఇలా..


అంచనా వ్యయం: రూ.35,200 కోట్లు

సవరించిన వ్యయం: రూ.55,086 కోట్లు

సర్కారు తాజా అంచనా: రూ.80,000 కోట్లు

# చిగురాశలపై పిడుగుపాటు

సమాజంలో ఉండే అసమానతలకూ, అంతరాలకూ చట్టాల ద్వారా, మధ్యవర్తిత్వంతో సహా ఇతరేతర మార్గాల ద్వారా సామరస్యపూర్వకమైన పరిష్కారం సాధించటం రాజ్యం చేయాల్సిన పని. అందుకు రాజ్యాంగం, దాని ద్వారా ఏర్పడే భిన్న వ్యవస్థలు పనిచేస్తుంటాయి. కుటుంబాల్లో తరాల మధ్య తలెత్తే సమస్యలకు కూడా ఆ పరిధిలోనే పరిష్కారాలుంటాయి. ఇతరత్రా సమస్యల మాటేమో గానీ, పెళ్లి విషయంలో మాత్రం అదేం కుదరదంటున్నది గుజరాత్ ప్రభుత్వం. వివాహం గురించి తల్లిదండ్రులకు చెప్పి, వాళ్ల అనుమతి తీసుకోవాలని ఆంక్షలు విధించటానికి సిద్ధపడుతోంది. ఇందుకోసం 2006 నాటి వివాహ నమోదు చట్టాన్ని సవరించదల్చుకున్నట్టు ప్రకటించింది. పరస్పరం ఇష్టపడి పెళ్లాడాలనుకునే జంటలకు ఇప్పటికే అనేకానేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. కులాలు, మతాలు, ప్రాంతాలు, ఆర్థిక అసమానతలు అందులో కొన్ని. ఈ గోదాలోకి తాను కూడా జొరబడి గుజరాత్ సర్కారు ఏం సాధించదల్చుకున్నదో అనూహ్యం. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్ల వయసు నిండినవారు ఓటేయటానికి, పోటీ చేయటానికి అర్హులు. ప్రభుత్వాలను మార్చవచ్చు. జనం ఆమోదం పొంది ఎన్నికైతే ప్రభుత్వంలో భాగమై విధానాలు రూపొందించవచ్చు. కానీ ఆ వయసువారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకోవటానికి వీల్లేదని, అందుకు మరొకరి ఆమోదముద్ర తప్పనిసరని అనటం ఆశ్చర్యకరం. ఇలాంటి తలకిందుల ఆలోచనలు చేయటం గుజరాత్‌తోనే మొదలు కాలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు ఈ పనే చేశాయి. ఎనిమిదేళ్ల క్రితం కేరళకు చెందిన హదియా అనే యువతి కేసులో... తనకు నచ్చిన జీవితభాగస్వామి ఎవరో నిర్ణయించుకునే స్వేచ్ఛ మైనారిటీ తీరిన ప్రతి ఒక్కరికీ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బంధంలో తల్లిదండ్రులు గానీ, కుల మత పెద్దలు గానీ జోక్యం చేసుకోవడం చెల్లదని చెప్పింది. నచ్చిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవటం రాజ్యాంగం 21వ అధికరణం ద్వారా ప్రసాదించిన జీవించే హక్కులో భాగమని కూడా తెలిపింది. 2021లో అలహాబాద్ హైకోర్టు, కర్ణాటక హైకోర్టులు సైతం ఈ సంగతినే స్పష్టం చేశాయి. గత వారం గుజరాత్ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి వివాహ నమోదు చట్టాన్ని సవరించాలనుకోవటానికి చూపిన కారణాలు హాస్యాస్పదమైనవి. పెళ్లిళ్ల నమోదు నిబంధనల్ని కఠినతరం చేయాలని



వివిధ సామాజిక సంస్థల నాయకుల నుంచి వినతులొచ్చాయట. బాధ్యతాయుతమైన ప్రభుత్వమైతే అది అసాధ్యమని వారికి నచ్చజెప్పాలి. వివాహాల నమోదు చట్టం రాష్ట్రాల పరిధిలోనే ఉంటుంది. దాన్ని సవరించే హక్కు కూడా ఉంటుంది. కానీ అది రాజ్యాంగానికి లోబడి ఉండాలి. అసలు ఇప్పుడు తీసుకురాదల్చుకున్న సవరణల్లో స్పష్టత లేదు. పెళ్లి గురించి తల్లిదండ్రులకు చెప్పారా లేదా అని అడగటం, వారికి చెప్పాలని నిబంధన విధించటం తప్ప వారు అంగీకరించని పక్షంలో చట్టం ఏం చేస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో చెప్పటం లేదు. పెళ్లి నమోదు చేస్తారా లేదా అన్న విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇది అతి తెలివి. ఏదో రకంగా పెళ్లి సంగతి తల్లిదండ్రుల చెవినబడితే చాలు... ఆ తర్వాత వాళ్లూ వాళ్లూ పడతారని చేతులు దులుపుకోవటం! ఇలాంటి సందర్భాల్లో మన దేశంలో ఏమవుతున్నదో కనబడుతూనే ఉంది.

తమ కులంవాడు కాదని, 'తక్కువ' కులస్థుడని అనుకున్న మరుక్షణం హంతకులుగా మారు తున్న తల్లిదండ్రులు కోకొల్లలు. కనీసం ఇప్పుడైతే కొంత కాలం గడిచాకనో, బిడ్డ పుట్టాకనో ఆవేశం తగ్గించుకుని అక్కున చేర్చుకుంటున్నవారు అక్కడక్కడ కనబడు తున్నారు. ఈ చట్టం కనీసం అందుకు కూడా అవకాశం ఇవ్వదల్చుకున్నట్టు లేదు. కొన్నేళ్ల క్రితం 'లవ్ జిహాద్' మాట తెగ ప్రచారం చేశారు. ప్రేమ పేరిట మతాంతీకరణ జరుగుతున్నదని భూమ్యాకాశాలు ఏకం చేశారు. 'కేరళ ఫైల్స్' చిత్రం దాని ఆధారంగానే నిర్మించారు. కానీ ఆ వంకన మతాంతర వివాహాలను వివాదాస్పదం చేయటం తప్ప సాధించిందేమీ లేదు. రాజకీయపక్షాలు తమ ప్రయోజనాల కోసం ఏమైనా చెబుతాయి. రాజ్యం అలాంటి అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉన్న సమస్యల్ని పెంచకూడదు. తానే సమస్యగా మారకూడదు.



# రెడ్ డ్రెస్ లో మానస అందాలు..



సోషల్ మీడియాను ఈ మధ్య సెలబ్రిటీలు పాపులారిటీ సంపాదించుకోవడానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా తమ ట్రెండీ ఫ్యాషన్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా మెప్పిస్తున్నారు. ముఖ్యంగా తమ డ్రెస్ సెన్స్ తో అమ్మాయిలకు సరికొత్త ఫ్యాషన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యకాలంలో కాలేజ్ కి వెళ్ళే అమ్మాయిలు కూడా హీరోయిన్స్ డ్రెస్సింగ్ ను ఫాలో అవుతున్నారు అంటే ఇక సెలబ్రిటీలు ఏ రేంజ్ లో యువతను ఆకట్టుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. కాలానుకనుగుణంగా చాలా అందంగా తయారవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మలు.. అటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటున్నారు. ఒకవైపు అందాలు ఆరబోస్తూ మరొకవైపు కొన్ని ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ భారీగా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్న విషయం తెలిసిందే . ఇదిలా ఉండగా ఇప్పుడు తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా ఘాటు మిర్చిలా రెడ్ డ్రెస్ లో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఆకట్టుకుంది మానస వారణాసి.అందం , అభినయంతో అభిమానులను ఆకట్టుకునే ఈ చిన్నది సింపుల్ స్టైల్ తో మనసుకు హత్తుకునేలా ఫోటోలకు ఫోజులిచ్చింది.



విషయంలోకి వెళ్తే.. సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్గా తెరకెక్కుతున్న చిత్రం కపుల్ ఫ్రెండ్లీ . ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఇటీవల మంగళవారం హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర బృందం. అందులో భాగంగానే తన అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్ తో అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. అవే ఫోటోలను ఫోటోషూట్ నిర్వహించి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇందులో సింపుల్ స్టైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు గార్జియస్ లుక్ లో కనిపించి ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. అసలు గుట్టు విప్పిన నిఖిల్ ఇకపోతే ఈ లుక్ లో ఈమెను చూసిన కొంతమంది అభిమానులు జూనియర్ అనుపమ అంటూ కామెంట్ కూడా చేస్తున్నారు. మొత్తానికైతే మానస వారణాసి పంచుకున్న ఈ లేటెస్ట్ ఫోటోషూట్ విపరీతంగా వైరల్గా మారింది. ఇకపోతే వాలెంటైన్స్ డే సందర్భంగా తన సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో.. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో మానస వారణాసి మాట్లాడుతూ.. ప్రేమపై తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చింది. మనం మన ఇంట్లో మన కుటుంబ సభ్యుల మధ్య ఎంత భద్రతగా ఫీల్ అవుతామో ..ప్రేమికుడి వద్ద అంతే భద్రతగా ఉండాలి. అదే అసలైన ప్రేమకు నిర్వచనం అంటూ చెప్పుకొచ్చింది.. మొత్తానికైతే అటు తన నటనతోనే కాదు ఇటు అద్భుతమైన అభిప్రాయాలను పంచుకుంటూ వార్తల్లో నిలుస్తోంది మానస వారణాసి. మానస వారణాసి తెలంగాణకు చెందిన మోడల్.. కోకోకోల మ్యూజిక్ హాల్ 2021 భారతదేశం తరపున మిస్ వరల్డ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించి పదవ స్థానంలో నిలిచింది.

# ప్రొటీన్లతో అలసట మాయం!

ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో క్షణం తీరిక ఉండదు. మరోవైపు ఆఫీసులో ఒత్తిడి, అలసటతో సతమతమవుతాం. ఇలాంటి బిజీ లైఫ్‌స్టైల్‌తో ఎదురయ్యే అలసటను దూరం చేసుకొని చురుగ్గా మారాలంటే ప్రొటీన్లు నిండిన ఆహార పదార్థాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

**నట్స్**

ప్రొటీన్లతో నిండిన బాదంపప్పు, పిస్తా, అక్రోట్.. వంటి గింజలను ప్రతిరోజూ మితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయట. సలాడ్లు, ఉడికించిన కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**పాలు, పాల పదార్థాలు**

కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాలు, పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచడానికీ తోడ్పడతాయట. ఈ క్రమంలో తక్కువ కొవ్వులుండే పాల



పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

**సోయాబీన్స్**

సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. అయితే ఇవి కొంతమందికి పడకపోవచ్చు. అలాంటి వారు వీటిని తీసుకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

**ఇవి కూడా!**

జి బఠాణీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది. జి చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి. జి మాంసాహారంలోనూ ప్రొటీన్లు మెండుగా ఉంటాయి. అయితే వీటిలో కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలంటున్నారు నిపుణులు. జి కోడిగుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది. కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్న వారు, గుండెజబ్బులు.. వంటి సమస్యలున్న వారు డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే వీటిని ఆహారంలో చేర్చుకోవాలి

# మినీ ఫ్రాక్ లో పిచ్చెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి..



ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులను అలరించడానికి నిత్యం పరితపిస్తున్న హీరోయిన్స్ ఎంతోమంది ఉన్నారు. ముఖానికి మేకప్ వేసుకుని కెమెరా ముందు దర్శనమిచ్చే ఈ అమ్మాయిలు.. తమ అందాలతో యువతను విపరీతంగా అలరిస్తున్నారు అనడంలో సందేహం లేదు. నిత్యం సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండే ఈ హీరోయిన్స్ అభిమానులను ఎప్పటికప్పుడు అలరించడానికి భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఫోటోషూట్ అంటూ ప్రత్యేకంగా కొన్ని ప్రదేశాలను కూడా ఎంపిక చేసుకొని తమ అందాలతో ఆడియన్స్ హృదయాలను దోచుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రముఖ యంగ్ బ్యూటీ సిమ్రాన్ చౌదరి కూడా తన అందాలతో ఆకట్టుకోవడానికి మరోసారి అభిమానుల ముందుకు వచ్చేసింది. అయితే ఈసారి తన ఫోటోషూట్ ను టెన్నిస్ కోర్టు నుంచి షేర్ చేసుకోవడం గమనార్హం. స్కై బ్లూ అండ్ వైట్ మినీ స్కర్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పైగా ఉల్లి పొరలాంటి వైట్ కలర్ షర్ట్ ధరించి పలు రకాల ఫోజులతో యువతను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా అమ్మడి అందానికి ముగ్ధులవుతున్నారు. విశ్వక్ సేన్ పాగల్, అథర్వ వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సిమ్రాన్ చౌదరి ఈ ఏడాది 'వనవీర' సినిమాతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించింది. 2026 జనవరి 1న విడుదలైన తెలుగు యాక్షన్ డ్రామా చిత్రంగా వచ్చిన ఈ చిత్రానికి అవినాష్ తిరువీధుల దర్శకత్వం వహించారు. నందు విజయ్ కృష్ణ తో కలిసి నటించారు. పౌరాణిక ప్రేరేపిత యాక్షన్ చిత్రమే కానీ అంచనాలు పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్దగా రాణించలేదు. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. మరోవైపు టీవీ సిరీస్ 'మిషన్ తఫాసీ' లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. అలాగే తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'ఈ నగరానికి ఏమైంది?' సీక్వెల్ లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఈ నగరానికి ఏమైంది రిపీట్ ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. కాలేజ్ ఫ్రెండ్షిప్, ఫన్, కలలు వంటి అంశాలను మిళితం చేస్తూ చాలా సహజంగా చూపించిన ఈ నగరానికి ఏమైంది అనే సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది . ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా ఈ నగరానికి ఏమైంది రిపీట్ అంటూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికైతే సిమ్రాన్ చౌదరి ఇలా ఒకవైపు వరుస సినిమాలలో హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.




# 2027:టాప్ క్రేజీ పాన్ ఇండియా మూవీస్ ఇవే!



పాన్ ఇండియా సినిమాల ప్రవాహం తరువాత ఎక్కడా చూసినా, ఏ నోట విన్నా వినిపిస్తున్న మాట సౌత్..సౌత్.. బాలీవుడ్ ప్రభావం భారీగా తగ్గడం, క్రేజీ స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్లుగా మారడంతో సౌత్‌తో పాటు నార్త్ ప్రేక్షకులు కూడా ఇప్పుడు సౌత్ సినిమాల జపం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది సౌత్ నుంచి భారీ క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాయి. వేల కోట్ల మేర బిజినెస్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో టాప్ 4 సినిమాలపై ఇప్పుడు ప్రత్యేకమైన చర్చ జరుగుతోంది. 2027లో అత్యంత హైప్‌పి సొంతం చేసుకున్న సినిమాలు రజనీ-కమల్‌ల కాంబినేషన్‌ల రానున్న భారీ మల్టీస్టారర్ ఒకటి. ఇదే తరహాలో అల్లు అర్జున్, అట్లీల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ మూవీ మరొకటి. జక్కన్న, సూపర్ స్టార్ మహేష్‌బాబుల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న -వారణాసి- మూడవది. క్రేజీ సినిమాలతో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్న సందీప్‌రెడ్డి వంగ, ప్రభాస్ కలయికలో రూపొందుతున్న మోస్ట్ యాంటిసీపేటెడ్ మూవీ -స్పిరిట్- నాలుగవది. ఈ వరుసలో రజనీ- కమల్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. దాదాపు 46 విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి చేస్తున్న భారీ మల్టీస్టారర్ మూవీగా దీన్ని చెబుతున్నారు. డార్క్ కామెడీ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ మూవీకి -జైలర్- డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ఇటీవలే దీనికి సంబంధించిన ఓ ప్రోమోని కూడా షూట్ చేసినట్టుగా తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. 80వ దశకం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా దీన్ని నెల్సన్ తెరకెక్కించబోతున్నాడు. బిజినెస్ కూడా రికార్డు స్థాయిలో జరగనున్న ఈ మూవీ 2027లో వన్ ఆఫ్ ద టాప్ టాక్డ్ మూవీగా నిలుస్తుందని తెలుస్తోంది. -పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీపిక పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని హాలీవుడ్ స్టార్ సూపర్ హీరో మూవీగా తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అత్యంత భారీ బడ్జెట్ ఫిల్మ్‌గా దీన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే రష్మిక ఇప్పటికే సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వడం, యాక్షన్ ఘట్టాల్లో పాల్గొనడంతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. హాలీవుడ్ టెక్నీషియన్‌లు ఈ మూవీకి వర్క్ చేస్తున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్‌స్టార్ మహేష్ బాబు, జక్కన్నల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ -వారణాసి-. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక విలన్ పాత్రలో నటిస్తుండగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని టైమ్ ట్రావెల్, మైథలాజికల్ డ్రామాగా రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. ప్రభాస్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -స్పిరిట్-. సందీప్‌రెడ్డి వంగ దర్శకుడు. ప్రకాష్‌రాజ్, కాంచన, వివేక్ ఓబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డ్స్‌ని తిరగరాయాలని సందీప్‌రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చి 5న పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు -రామయణ 2- కూడా వచ్చే ఏడాదే రానుంది. 2027 దీపావళికి ఈ భారీ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఫస్ట్ పార్ట్ 2026 దీపావళి సందర్భంగా నవంబర్ 8న రిలీజ్ కాబోతోంది.

# బాలయ్య, వంశీతో మూవీ.. పవన్ డైరెక్టర్ ప్లాన్ ఏంటి?

టాలీవుడ్ లో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్లకు ఎప్పుడూ స్పెషల్ క్రేజ్ ఉంటుందని చెప్పాలి. అలాంటి మరొక కాంబో ఇప్పుడు ఫిక్స్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, ప్రముఖ నిర్మాత నాగవంశీ, దర్శకుడు హరీష్ శంకర్ కాంబోలో మూవీ దాదాపు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో అధికారిక ప్రకటన కూడా రానుందని వినికిడి అయితే చాలా కాలంగా బాలయ్యతో సినిమా చేయాలన్న ప్రయత్నంలో ఉన్న హరీష్ శంకర్ కు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ దొరికిందన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి మాస్ ఎంటర్టైన్మెంట్ సినిమాలు తీయడంలో హరీష్ శంకర్ టాలెంట్ తెలిసిందే. గబ్బర్ సింగ్, మిరపకాయ్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి సినిమాలతో తన మార్క్ చూపించారు. ముఖ్యంగా స్టార్ హీరోలను మాస్ ఆడియన్స్ కు మరింత దగ్గర చేయడం ఆయన స్పెషాలిటీ. మిస్ ఇండియా కిరీటం మిస్ అయినా.. వెండితెర 'రంభ'గా ఆమె మేజిక్ తగ్గలేదు! ఇప్పుడు బాలయ్య బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పవర్ ఫుల్ స్టోరీ రెడీ చేశాడని సమాచారం. నాగవంశీ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో ఆ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందట. అయితే హరీష్ శంకర్ ప్రస్తుతం ఫామ్ లో లేరనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇటీవల రవితేజతో చేసిన మిస్టర్ బచ్చన్ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ కలిగించింది. డిజాస్టర్ గా నిలిచిన ఆ సినిమా తర్వాత హరీష్ కెరీర్ పై ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా ఇలాంటి సమయంలో హీరోలు దర్శకుల సెలెక్షన్ విషయంలో జాగ్రత్త పడుతుంటారు. ఫ్లాప్ ట్రాక్ లో ఉన్న దర్శకులకు సినిమా చేసే ఛాన్స్ ఇవ్వడంలో కొంత వరకు ఆలోచిస్తారు. కానీ బాలయ్య మాత్రం వేరు. కథ నచ్చితే దర్శకుడి గత రిజల్ట్స్ ను పెద్దగా పట్టించుకోరని తెలిసిందే.టాలెంట్ ను నమ్మి అవకాశాలు ఇవ్వడం బాలయ్య స్టైల్. ఆ కారణంతోనే ఇప్పుడు హరీష్ శంకర్ కు ఛాన్స్ దక్కినట్లు తెలుస్తోంది. మరో విషయమేమిటంటే ఇప్పుడు హరీష్ శంకర్.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మంచి హిట్ గా నిలిస్తే హరీష్ కు మళ్లీ మాస్ డైరెక్టర్ గా స్ట్రాంగ్ రీఎంట్రీ దక్కే అవకాశం ఉంది. అప్పుడు బాలయ్య ప్రాజెక్ట్ కూ మరింత బూస్ట్ వచ్చే ఛాన్స్ ఉంది. మార్కెట్, బిజినెస్ పరంగా కూడా హైప్ పెరుగుతుందనే చెప్పాలి.



ఏదేమైనా బాలయ్య- హరీష్ శంకర్ కాంబో నిజమైతే మాస్ ప్రేక్షకులకు పండగే. పవర్ ఫుల్ డైలాగులు, యాక్షన్ ఎలిమెంట్స్, ఎమోషన్స్ తో పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ రూపొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .